


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 232 | గురువారం 27 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3


## సీఎస్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు





# కోదాడ హైవే పై.. మరణమృదంగం

2లో

ఆగివున్న లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు

స్పాట్‌లోనే ఆరుగురు ప్రయాణికులు మృతి

మృతులంతా ఏపికి చెందిన వారిగా గుర్తింపు

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్

తక్షణ సహాయక చర్యలకు ఆదేశం...

### మృతుల వివరాలు..

1.లొల్లిపోగు మేరీ జ్యోత్న్న (39) విజయవాడ

2. భావన (25), విజయవాడ

3. పిడికిటి లక్ష్మి (31), విజయవాడ

4. యూసారపు చిన్ని (31), ఎన్టీఆర్ జిల్లా, తెల్లప్రోలు

5. షకీనా (24), భీమవరం

6. చెన్నకేశవుల నాగేంద్రబాబు (31), పడమట పల్లి, కృష్ణా జిల్లా

సూర్యాపేట,నందిపత్రిక

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారు ఎన్టీఆర్ జిల్లా తెలప్రోలుకు చెందిన యాసారపు చిన్ని (32), విజయవాడకు చెందిన మేరీ జ్యోత్స్న (39), నాగేంద్రబాబు (31), సురవరపు షకీనా, భావన, లక్ష్మిగా గుర్తించారు. ఐరన్ సామగ్రితో రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో.. ఐరన్ షీట్స్ బస్సులోకి చొచ్చుకెళ్లాయి. దీంతో నిద్రమత్తులో ఉన్న ప్రయాణికుల తలలో గుచ్చుకోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాద ఘటన తర్వాత బస్సు డ్రైవర్ మల్లికార్జున అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 9గంటలకు ఏలూరు చేరుకోవాల్సిన బస్సు తెల్లవారుజామున 4 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. ఆరుగురి మృతదేహాలు ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట కలెక్టర్, జిల్లా ఎస్పీ కోదాడ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టారు. కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం పట్ల క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'

కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ

ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం

వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో



వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

# ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రూ.30.66 కోట్లు కేటాయింపు

24 దేవాలయాల పునరుద్ధరణకు రూ.17.06 కోట్లు

టీటీడీ కళ్యాణ మండపానికి రూ.2 కోట్లు

2లో

48 భజన మందిరాలకు రూ.11.60 కోట్లు

లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు'

## నేపాల్‌లో జల విలయం..



నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు

105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు

సహాయక చర్యలు ముమ్మరం

2లో

నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన

పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా

## జెన్‌జి యువతతో కోటంరెడ్డి భేటీలు



**అభినందించిన మంత్రి లోకేశ్**

2లో

జెన్-జీ యువతతో నిరంతరం మమేకమై వారి ఆశయాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు: జగన్



డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరినా సమాధానం లేదన్న జగన్

2లో

28 జిల్లాల్లో తీవ్ర లోటు వర్షపాతం నమోదయిందని ఆందోళన

చంద్రబాబు మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని తమ పార్టీ విసిరిన సవాలుకు చంద్రబాబు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు భయంకరమైన పరిస్థితులకు దారితీసిందని, మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం

## కృతి సనన్ డ్రెస్ వివాదం

### 'ఆమె ఇష్టం' అన్న రాహుల్.. 'బ్రో వెయిట్' అంటూ కంగనా కౌంటర్

రాఖీ యాడ్‌లో కృతి సనన్ డ్రెస్‌పై చెలరేగిన వివాదం

2లో

నటికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

రాహుల్ వ్యాఖ్యలపై విరుచుకుపడిన బీజేపీ ఎంపీ కంగనా రనౌత్

మహిళల హక్కులపై కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించిన బీజేపీ

సంస్కృతి గుండెల్లో ఉంటుంది, డ్రెస్సులో కాదన్న కృతి సనన్



## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

జగన్ తన పర్యటనలో 102 ప్రాజెక్టులను వెనక్కి నెట్టారన్న కొల్లు రవీంద్ర

అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రెస్‌మీట్‌లకు పరిమితమయ్యారని ఎద్దేవా

2లో

రైతులకు జగన్ ఏం మేలు చేశారో చెప్పాలని డిమాండ్





# గోదావరికి.. వరదపోటు

పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద..

48 గేట్లు ఎత్తివేత

రెండు, మూడు రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు

పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్ వద్ద 30.30 మీటర్లకు చేరుకున్న గోదావరి నీటిమట్టం

4.10 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు

2లో

గత రెండు, మూడు రోజులుగా తెలంగాణతో పాటు ఎగువ ప్రాంతాలలో పడుతున్న భారీ వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద నీరు పోటెత్తుతుంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి ప్రవాహం తీవ్రతరమైంది. ప్రాజెక్టు పరిధిలోని ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద గోదావరి నీటిమట్టం 30.30 మీటర్లకు చేరుకోగా, స్పిల్ వే వద్ద నీటిమట్టం 30.20 మీటర్లుగా నమోదైంది. వరద నీటిని క్రమబద్ధీకరించేందుకు అధికారులు స్పిల్ వేకు చెందిన 48 గేట్లను ఎత్తివేసి, దిగువకు 4.10 లక్షల క్యూసెక్కుల నీటిని

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ‘సంజీవని’

నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ‘సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ‘సంజీవని ప్రాజెక్ట్’పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం, డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. సమీక్షలో సీఎం మాట్లాడుతూ...‘ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్ధవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.’ అని చెప్పారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో జల విలయం..

సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. “ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి“ అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.

# ఆధ్యాత్మిక పిఠాపురానికి అభివృద్ధి వెలుగులు

ఆధ్యాత్మికత కొలువైన క్షేత్రంలో అభివృద్ధి ఉండాలి.. చరిత్ర ఉన్న చోట పరిరక్షణ ఉండాలి.. సంస్కృతి ఉన్న చోట అది మరింత శోభిల్లాలి” అనేది ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం. పిఠాపురం నియోజకవర్గ చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతూ, ఆ వైభవాన్ని భవిష్యత్ తరాలకు మరింత ఘనంగా అందించాలనే ఆయన కార్యాచరణ ఇప్పుడు క్షేత్రస్థాయిలో రూపుదాలుస్తోంది. పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకొని, నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి , భజన మందిరాల నిర్మాణం, కళ్యాణ మండపాల ఏర్పాటు కోసం ఏకంగా రూ. 30.66 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆయన నిరంతర పర్యవేక్షణలో ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం నియోజకవర్గవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని 24 ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కోసం రూ.17.06 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గొల్లప్రోలు సీతారామస్వామి ఆలయంలో ప్రాకార మండపం నిర్మాణం తుది దశకు చేరింది. కొత్తపల్లిలోని జగన్నాథ, సత్యనారాయణ స్వామి ఆలయాల్లో ధ్వజస్తంభాల ప్రతిష్ఠాపన పనులు పూర్తయ్యాయి. పిఠాపురం కొత్తపల్లి వీధిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుల క్వార్టర్ల స్లాబ్ పనులు పూర్తయ్యాయి. శ్రీ కుంతీ మాధవస్వామి ఆలయంలో కాలక్షేప మండపం, రామకృష్ణాపూర్ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కుక్కుటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 కోట్లు, శ్రీ పాద శ్రీవల్లభ దేవస్థానానికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. పునరుద్ధరణ జరుగుతున్న ఆలయాల్లో శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా పిఠాపురంలోని పంచ మాధవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన 10వ శతాబ్దం నాటి శ్రీ కుంతీమాధవ స్వామి ఆలయంతోపాటు, పిఠాపురం మహారాజుల కాలం నాటి అనేక పురాతన దేవాలయాలు ఈ ప్రాజెక్టు ద్వారా సరికొత్త రూపును సంతరించు కుంటున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రా లకు ఏటా సుమారు 13.76 లక్షల నుంచి 18.07 లక్షల మంది భక్తులు వస్తుంటారు. సాధారణ రోజుల్లోనే కాకుండా పండుగలు, ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. ఆయా పర్వదినాల్లో రోజుకు 20 వేల నుంచి ఏకంగా 50 వేల మంది వరకు భక్తులు తరలివస్తుంటారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయాల ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో గతంలో పాడా ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని అన్ని ఆధునిక వసతులతో పునర్నిర్మించారు. అలాగే, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ మాడ వీధుల విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుతం యు.కొత్తపల్లి మండలంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నిర్మాణానికి రూ.2 కోట్లను ప్రత్యేకంగా కేటాయించారు. వివాహాలు, ధార్మిక కార్యక్రమాలు, ఇతర సామాజిక అవసరాలకు అనువుగా అత్యాధునిక వసతులతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించనున్నారు.

కాకినాడ జిల్లావ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావ రణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్స హించే లక్ష్యంతో 419 భజన మందిరాలను పునర్నిర్మిం చేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో తొలి దశలో 48 భజన మందిరాల నిర్మాణానికి రూ.11.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ భజన మందిరాలు కేవలం భక్తి కార్యక్రమాలకే పరి మితం కాకుండా.. భజనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, స్థానిక సాంస్కృతిక వేడుకలు, గ్రామస్థాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయనున్నారు. మొత్తంగా రూ.30.66 కోట్లతో చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు

పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణతోపాటు ఆలయాల ఆధునీకీకరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, గ్రామీణ సామాజిక వేదికల బలోపేతానికి దోహదపడనున్నాయి.

# జెన్‌జి యువతతో కోటంరెడ్డి భేటీలు

నారా లోకేశ్ అన్నారు. యువత అభిప్రాయాల ఆధారంగా వారికి ప్రయోజనం చేకూర్చేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిర్వహిస్తున్న ’జెన్–జీ యువతతో మాటామంతి’ కార్యక్రమంపై లోకేశ్ ట్వీట్ చేశారు. యువతతో జరగనున్న ఆసక్తికరమైన, ఆలోచనాత్మకమైన భావ వినిమయ కార్యక్రమం కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు. యువత ఆకాంక్షలు అర్థం చేసుకోవడానికి, వారికి ప్రయోజనకరంగా కార్యక్రమాలు నిర్వహించడానికి నిరంతర సంప్రదింపులు జరపాలని లోకేశ్ సూచించారు. మంత్రి లోకేశ్ దార్శనికతతో ప్రేరణ పొంది, తర్వాతి తరం ఆలోచనలు, ఆకాంక్షలు, అంచనాలు తెలుసుకునేందుకు జెన్ జీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## కృతి సనన్ డ్రెస్ వివాదం: ‘ఆమె ఇష్టం‘ అన్న రాహుల్.. ‘బ్రో వెయిట్‘ అంటూ కంగనా కౌంటర్

నటి కృతి సనన్ నటించిన ఓ రాఖీ పండుగ యాడ్‌లో ఆమె ధరించిన దుస్తులపై మొదలైన వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కృతికి రాహుల్ మద్దతు తెలపగా, కంగనా తీవ్రంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు.ఓ నగల బ్రాండ్ రాఖీ పండుగ కోసం రూపొందించిన యాడ్‌లో కృతి సనన్ నటించారు. అందులో ఆమె ధరించిన ఇండో–వెస్ట్రన్ డ్రెస్ పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్పందిస్తూ “రాఖీ కట్టేటప్పుడు బికినీ/లో దుస్తులు ధరించాల్సిన అవసరం ఏముంది? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగానే అసహ్యంగా ఉంది“ అని వ్యాఖ్యానించారు. ఈ విమర్శలపై స్పందించిన కృతి సనన్ “సంస్కృతి, సంప్రదాయాలు గుండెల్లో ఉంటాయి కానీ, దుస్తుల్లో కాదు. మహిళలు ఏం ధరించాలో చెప్పడం ఎప్పుడు ఆపుతారు?“ అని ప్రశ్నించారు. ఈ పోస్టును షేర్ చేసిన రాహుల్ గాంధీ, “ఒక మహిళ ఏం ధరించాలి? ఎక్కడికి వెళ్లాలి? అనేది ఆమె ఇష్టం. వారి స్వేచ్ఛను వినియోగించుకున్నందుకు ట్రోల్ చేయడం ఆపండి“ అని పేర్కొంటూ ‘చూఝింప్రుప్రవూఫ్‌తీఝుతీఎప్రంఽ‘ అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు. రాహుల్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ చేసిన ఓ పోస్టును షేర్ చేస్తూ, “బ్రో, వెయిట్.. భారత్ మాతా కీ జై. మొదలు పెడదాం“ అని కౌంటర్ ఇచ్చారు. ఆ పోస్టులో ట్రిపుల్ తలాక్, మహిళా రిజర్వేషన్ బిల్లు, షా బానో కేసు, కర్ణాటక కేబినెట్‌లో మహిళా మంత్రులు లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ మహిళల హక్కులపై కాంగ్రెస్ వైఖరిని బీజేపీ ప్రశ్నించింది. దీంతో, ఓ యాడ్‌తో మొదలైన వివాదం కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీసింది.

## భయంకర కరవు పరిస్థితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించడం లేదు: జగన్

నమోదైందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలోనూ తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొన్నా చంద్రబాబు ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 52 శాతం వర్షపాతం మాత్రమే నమోదైందని, మొత్తం 688 మండలాలకు గానూ 625 మండలాల్లో తీవ్ర లోటు వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల జూన్, జులై నెలల్లో తక్కువ వర్షాలు పడతాయని తెలిసినప్పటికీ... పంటలకు నీళ్లిస్తామని ప్రభుత్వం ఆర్భాటం చేసిందని, వారి మాటలను నమ్మి ఎకరాకు రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు లేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే, నీటి విడుదల విషయంలో చంద్రబాబు ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో ఉన్న నీటిని కరవుతో అల్లాడుతున్న రైతులకు అందించాల్సింది పోయి... తెలంగాణతో పోటీపడి విద్యుత్ ఉత్పత్తి కోసమే వినియోగించడం దారుణమన్నారు. అవకాశమున్నా పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేయడానికి చంద్రబాబుకు మనసు ఒప్పలేదని విమర్శించారు. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో, రానున్న రోజుల్లో రాయలసీమకు నీరు ఎలా ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు.

# యూరియా ఖర్చు తగ్గించే ‘బ్లూ గ్రీన్ ఆల్గే

పర్యావరణ కాలుష్యం, ఆహార భద్రత, ఇంధన కొరత వంటి అనేక సవాళ్లను నేడు ప్రపంచం ఎదుర్కొంటోంది. జనాభా వేగంగా పెరగడం, వ్యవసాయ భూములు తగ్గిపోవడం, పారిశ్రామికీకరణ, సహజ వనరుల అసమాన వినియోగం వంటి కారణాల వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు తగిన ఆహారం అందించాలంటే, పర్యావరణానికి హాని కలగకుండా వ్యవసాయ ఉత్పత్తిని పెంచే మార్గాలను అన్వేషించాలి. ఇలాంటి పరిస్థితుల్లో బ్లూ గ్రీన్ ఆల్గే (సైనోబ్యాక్టీరియా) ఎంతో ప్రాధాన్యం సంతరించుకున్నది. ఇవి భూమిపై అత్యంత పురాతనమైన సూక్ష్మజీవులు. సూర్యరశ్మిని ఉపయోగించి ఆహారం తయారు చేసుకోవడంతో పాటు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. భూమిపై ఆక్సిజన్ ఏర్పడటంలో, జీవం అభివృద్ధి చెందడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుతం భూమిపై ఉత్పత్తి అయ్యే ఆక్సిజన్‌లో సుమారు 30శాతం వరకు వీటి వాటా ఉందని అంచనా. బ్లూ గ్రీన్ ఆల్గే వాతావరణంలోని నత్రజనిని మొక్కలు ఉపయోగించగల రూపంలోకి మార్చే సామర్థ్యం కలిగి ఉంటాయి. అందువల్ల వీటిని జీవ ఎరువులుగా (బయో ఫర్టిలైజర్లు) ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా వరి సాగులో రసాయన ఎరువుల అవసరాన్ని తగ్గించి నేల సారాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ సూక్ష్మజీవులు చెరువులు, నదులు, సముద్రాలు, నేలలు, వేడి నీటి ఊటలు, ఎడారులు, అధిక ఉప్పు ఉన్న ప్రాంతాలు, ధ్రువ ప్రాంతాలు వంటి అత్యంత క్లిష్టమైన వాతావరణాల్లో కూడా జీవిస్తాయి.నత్రజని మొక్కల పెరుగుదలకు అత్యంత అవసరమైన ప్రధాన పోషకం. ఇది వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం. వాతావరణంలో నత్రజని సమృద్ధిగా ఉన్నా, చాలా మొక్కలు దానిని నేరుగా ఉపయోగించుకోలేవు. అయితే బ్లూ గ్రీన్ ఆల్గే వాతావరణంలోని నత్రజనిని మొక్కలు గ్రహించగల రూపంలోకి మార్చే నత్రజని స్థిరీకరణ ప్రక్రియను నిర్వహిస్తాయి. పరిశోధనల ప్రకారం, సైనోబ్యాక్టీరియా ద్వారా సంవత్సరానికి హెక్టారుకు సుమారు 2030 కిలోల వరకు నత్రజని నేలకు అందుతుంది. సైనోబ్యాక్టీరియా ఆధారిత జీవ ఎరువులను తక్కువ ఖర్చుతో పెద్ద ఎత్తున తయారు చేయవచ్చు. వీటి తయారీ వ్యయం రసాయన ఎరువుల ఖర్చులో మూడోవంతు మాత్రమే ఉంటుంది. వరి పొలాల్లో ఈ జీవ ఎరువులను ఉపయోగించడం వల్ల పంట దిగుబడి, ధాన్య నాణ్యత, పోషక విలువలు పెరుగుతాయి. అంతేకాకుండా, రసాయన నత్రజని ఎరువుల అవసరం 25శాతం వరకు తగ్గుతుంది, దీంతో రైతుల సాగు ఖర్చు కూడా తగ్గుతుంది. బ్లూ గ్రీన్ ఆల్గే నత్రజనిని మాత్రమే కాకుండా నేలలోని భాస్వరాన్ని కూడా మొక్కలకు అందుబాటులోకి తీసుకురావడంలో సహాయపడుతుంది. అలాగే ఇవి విడుదల చేసే జిగురు లాంటి పదార్థం నేల కణాలను బలంగా కలిపి, నేల నిర్మాణాన్ని మెరుగుపరుస్తుంది. ఇవి చనిపోయిన తర్వాత సేంద్రియ పదార్థంగా మారి నేలలో హ్యూమస్‌ను పెంచి నేల సారాన్ని మెరుగుపరుస్తాయి. బ్లూ గ్రీన్ ఆల్గే సారం లేదా కల్చర్‌తో వరి విత్తనాలను నానబెట్టి విత్తడం వల్ల విత్తనాల మొలక శాతం పెరగడంతో పాటు మొక్కల ప్రారంభ పెరుగుదల కూడా మెరుగుపడుతుంది. దీనికి ప్రధాన కారణం వీటిలో సహజసిద్ధంగా ఉండే విటమిన్ దీ౹ఇ, అమైనో ఆమ్లాలు, మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే ఆక్సిన్లు (ఞూూ), జిబ్బెరెల్లిన్లు వంటి వృద్ధి హార్మోన్లు. అంతేకాకుండా బ్లూ గ్రీన్ ఆల్గే ఇనుము వంటి సూక్ష్మపోషకాల లభ్యతను పెంచే సైడెరోఫోర్లు అనే ప్రత్యేక సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తాయి. ఇవి నేలలోని పోషకాలను మొక్కలు సులభంగా గ్రహించేలా చేసి, ఆరోగ్యకరమైన పెరుగుదలకు తోడ్పడతాయి.వరి కోత అనంతరం మొక్కజొన్న, బంగాళాదుంప, గోధుమ, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి మెట్ట పంటలను సాగు చేస్తారు. ఈ పంటల ఎదుగుదలకు నేల నిర్మాణం బాగుండటం చాలా అవసరం. అయితే వరి నాట్లకు ముందు చేసే బురద తయారీ వల్ల నేల నిర్మాణం దెబ్బతింటుంది.

ఈ పరిస్థితిలో వరి పొలాల్లో బ్లూ గ్రీన్ ఆల్గే ప్రవేశపెట్టడం ద్వారా నేల నిర్మాణం త్వరగా పునరుద్ధరించవచ్చు. ఇవి విడుదల చేసే పాలీసాకరైడ్లు, పెప్టైడ్లు, ఇతర జిగురు పదార్థాలు నేల రేణువులను అతికించి స్థిరమైన సమూహాలుగా ఏర్పరుస్తాయి. దీని వల్ల నేలలో నీటి నిల్వ సామర్థ్యం, గాలి ప్రసరణ, నేల స్థిరత్వం మెరుగుపడి, నేల కోత తగ్గుతుంది. అలాగే వరి తర్వాత వేసే మెట్ట పంటల విత్తనాల మొలక, మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుంది. వరి పొలాల్లో బ్లూ గ్రీన్ ఆల్గేను ప్రవేశపెట్టి సమృద్ధిగా పెంచితే కలుపు మొక్కల పెరుగుదలను సహజంగా అణచివేయవచ్చు. బ్లూ గ్రీన్ ఆల్గే నీటి ఉపరితలంపై దట్టంగా వ్యాపించి ఒక పొరలా ఏర్పడటం వల్ల సూర్యరశ్మి నీటి అడుగుభాగానికి చేరకుండా అడ్డుకుంటాయి.

ఫలితంగా నీటిలో పెరిగే కాంతి సంశ్లేషణ చేసే కలుపు మొక్కలు తగినంత కాంతిని పొందలేక వాటి పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. దీంతో కలుపు తీయడానికి అయ్యే ఖర్చుతో పాటు రసాయన మందుల అవసరం కూడా తగ్గుతుంది. ఈ విధంగా బ్లూ గ్రీన్ ఆల్గే వరి సాగులో పర్యావరణహితమైన సహజ కలుపు నియంత్రణ సాధనాలుగా ఉపయోగపడతాయి.

# గోదావరికి.. వరదపోటు

విడుదల చేస్తున్నారు. గోదావరి వరద ప్రభావంతో దేవీపట్నం మండలంలోని ప్రసిద్ధ గండిపోశమ్మ ఆలయాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఆలయ ప్రాంగణంలోని క్యూ లైన్లు, చుట్టుపక్కల ఉన్న దుకాణాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. పి.గొందూరు నుంచి నాగులపల్లి గ్రామాల మధ్య రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. నదిలో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున, పర్యాటకుల భద్రత దృష్ట్యా పాపికొండల విహారయాత్రకు వెళ్లే బోట్ల రాకపోకలను నిలిపివేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## డిప్యూటీ సీఎం, ఉత్తమ్‌తో కొండా మురళి భేటీ.. కుమార్తె వివాదంపైనే చర్చ?

తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వారి కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. మంత్రి సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ క్రమశిక్షణ సంఘం నివేదిక సమర్పించినట్లు ప్రచారం జరుగుతున్న తరుణంలో ఈ కలయిక చర్చనీయాంశంగా మారింది. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడుతూ.. ఈ భేటీలో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదని, ఒక బిల్లు క్లియరెన్స్ విషయంలో మాత్రమే డిప్యూటీ సీఎంను కలిశానని స్పష్టం చేశారు. క్రమశిక్షణ సంఘం తుది నిర్ణయం వెలువడే వరకు తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని ఆయన తెలిపారు. తన కుమార్తెకు తన అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, ఆమె చేసిన వ్యాఖ్యలతో తమకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు.తాము కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని పునరుద్ఘాటించారు. “నా కుమార్తె ప్లాన్–ఏ ప్రకారం ఆ వ్యాఖ్యలు చేసింది, ఆమె ప్లాన్–బి ఏంటో నాకు తెలియదు“ అని ఆయన చమత్కరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి విమర్శకుడిగా పేరున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా పాల్గొనడం గమనార్హం.

**వివాద నేపథ్యం ఇదే..** రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కొండా సుస్మిత, అధిష్ఠానం ఎవరిని బరిలోకి దింపినా తాను మాత్రం పరకాల నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. అదే సమయంలో ముఖ్యమంత్రి కుటుంబంపై ఆమె అవినీతి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ సంఘం మంత్రి సురేఖ నుంచి వివరణ కోరగా.. కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయవద్దని ఆమె విన్నవించారు. ఈ పరిణామాల క్రమంలో సురేఖపై వేటు పడే అవకాశం ఉందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.



## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

2019–2024 మధ్య కాలంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించగా, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి జగన్ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టారని, ఆయన హయాంలో జరిగిన అరాచకాలు, దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని మండిపడ్డారు. చట్టసభలు, అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరుకాకుండా కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కావడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్, తన పాలనలో రైతులకు అసలు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తమ కూటమి ప్రభుత్వానికి, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ... తమ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.13,500 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.800 కోట్లు మాత్రమే వెచ్చించారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా ‘ఎల్‌నినో‘ ప్రభావం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొల్లు రవీంద్ర కొనియాడారు.

## అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలకు భారీ కేక్ కటింగ్



**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 26** ఖాజీపేట, : కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి 42వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఖాజీపేటలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 27న గురువారం సాయంత్రం 5 గంటలకు ఖాజీపేట బస్టాండ్ కూడలిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖాజీపేట మండలంలోని జిల్లా, మండల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## కడపలో మిలాద్ - ఉన్ - నబీ భారీ ర్యాలీ




వైయస్సార్ కడప జిల్లా కేంద్రమైన కడప నగరంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ మహా ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సోల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదిన పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మర్కజి జులూస్ కమిటీ, కడప ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పీఠాధిపతి మహమ్మద్ అలీ బాగ్దాది నాయకత్వంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ స్థానిక అల్మాస్పేట నుంచి అగాడి మీదుగా బయలుదేరి చిలకల బావి పరిసర ప్రాంతం, బహదూర్ ఖాన్ మసీదు వీధి, చెన్నూరు బస్టాండ్, ఏడు రోడ్ల సర్కిల్, మద్రాస్ రోడ్డు, క్రిస్టియన్ లేన్ మీదుగా గుంత బజారులోని స్థానిక మసీదు వద్దకు చేరుకుంది . ర్యాలీ మధ్యలో మహా మహోపకారి మహా ప్రవక్త గురించి ముస్లింలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేత రఫీ ఖాన్ వివిధ రాజకీయ పార్టీల మైనార్టీ నేతలు అమీర్ బాబు , పీఠాధిపతులు, మత గురువులు, ఇతరులు పాల్గొన్నారు. నిర్వాహకులు స్థానిక గుంత బజారు మసీదులో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చాలామంది మత గురువులు, మైనార్టీ నేతలు మహా ప్రవక్త జీవిత విశేషాలు వివరించారు.

## జి సి పాలెం లో వెంకటేశ్వర ఆలయానికి భూమి పూజ



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 26:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి గాను బుధవారం భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి గాను శ్రీవాణి ట్రస్టు ద్వారా 40 లక్షల రూపాయలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంజూరు చేయించారు. దేవాలయాన్ని నిర్మించుకునేందుకు అనుమతులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంచర్ల లింగారెడ్డి, సుబ్బయ్య, మోహన్ రావు, గోపాల్,వై రమణ,ప్రసాద్, వై శీను, శివుడు, లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### వైసీపీలో బీసీ నేతలు బానిసల్లా బతికారు: చింతకాయల విజయ్

బీసీల జీవితాలతో జగన్ చెలగాటం ఆడారని, వారిని రాజకీయంగా వాడుకుని మోసం చేసిన వైసీపీని రాష్ట్రం నుంచి తుడిచిపెట్టడం ఖాయమని టీడీపీ రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాజకీయంగా చరమగీతం పాడేందుకు రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) ప్రజలందరూ ఏకమవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## మస్జీద్ నుంచి ప్రారంభమై పురవీధుల గుండా సాగిన ర్యాలీ శాంతి, సోదరభావం సందేశం



**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 26** ఖాజీపేటలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సర్వరఖాన్ పేట మస్జీద్ నుంచి ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా కొనసాగింది. ర్యాలీలో ముస్లిం సోదరులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, ప్రేమ సందేశాలను స్మరించుకున్నారు. ర్యాలీని ఖాజీపేట సీఐ వంశీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ ర్యాలీని శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ర్యాలీ రహదారుల వెంట కొనసాగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ముందుకు సాగాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా చిన్నారులు కూడా ర్యాలీలో పాల్గొంటున్నందున వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ర్యాలీ ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని సీఐ కోరారు. అనంతరం మస్జీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త గొప్పతనం, ఆయన జీవిత విధానం, మానవాళికి అందించిన సందేశాలను వివరించారు. ప్రవక్త శాంతి, ప్రేమ, సోదరభావం, దయ, మానవత్వానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో సందడి నెలకొంది. భక్తిశ్రద్ధలతో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు ప్రవక్తను స్మరించుకుంటూ ముందుకు సాగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ర్యాలీ సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. మస్జీద్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నిర్ణీత మార్గంలో ప్రశాంతంగా కొనసాగి ముగిసింది.



# ప్రతి ఇంట అభివృద్ధి సంక్షేమ పథకాలు.

### ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో టిడిపి నేతలు.

**శిరివెళ్ల (నంది పత్రిక):** ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీ పాలనలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు ప్రతి ఇంట అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని శిరివెళ్ల తెలుగుదేశం పార్టీ నేతలు పేర్కొన్నారు మండల కేంద్రంలోని 104వ బూత్ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, బూతు ఇన్చార్జీలు కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. మండల కేంద్రంలో క్లస్టర్ ఇన్చార్జీలు బూతు కన్వీనర్ల సమక్షంలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా శిరివెళ్ల మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి శిరివెళ్లలో కురిసిన చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ పథకాలపై ప్రచార హోరు సాగించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే ఆళ్లగడ్డను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే గేయంగా భూమా అఖిలప్రియ కృషి చేస్తున్నారని టిడిపి శ్రేణులు తెలియజేశారు. తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత తల్లికి వందనం వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ యమా గురప్ప, నీటి సంఘం చైర్మన్ సూర రామ, యూనిస్ , బూత్ కరీం ,లాయర్ ఉస్మాన్ సార్, మొహమ్మద్ హుస్సేన్ .పి అనీష్ ఖాన్ . అల్లా బకాష్. పి సిద్దిక్. బిఎండి రఫీ .బి.రెహమాన్ ఎం. రసూల్. యూనిట్ ఇంచార్జ్ 104 బూత్ ఇంచార్జ్ వసీం అక్రమ్,సుర శ్రీనివాసులు, న్యాయవాది పీఎండీ ఉస్మాన్ సార్, న్యాయవాది పీఎండి ఇర్ఫాన్ హుస్సేన్, ఇతర ప్రముఖులు,నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## కమతం వారి కళ్యాణ వేడుకల్లో రెడ్యం



**కడప నంది పత్రిక ప్రతినిధి । ఆగస్టు 26** దువ్వూరు మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన కమతం వీరమ్మ, వెంకటలక్ష్మిరెడ్డి దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాసులారెడ్డి, జయంతి వివాహ వేడుకలు దువ్వూరులోని శ్రీ దేవన్ష్ కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణ వేడుకలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు అక్షింతలు వేసి వారు కలకాలం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఆత్మీయులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుల గణనలో తప్పులకు తావులేకుండా శాస్త్రీయ సర్వే చేపట్టాలి.. ఎన్.డి. విజయజ్యోతి




**నంది పత్రిక ప్రతినిధి, ఆగష్టు 26** కడప: జనగణన2027లో భాగంగా కేంద్రం ప్రతిపాదించిన కుల గణన ప్రశ్నావళిని రద్దు చేసి, కులాల ఖచ్చితమైన లెక్కింపునకు కొత్త ప్రశ్నావళి రూపొందించాలని డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి డిమాండ్ చేశారు. కులాల పేర్లు, ఉపకులాలు ప్రాంతాలవారీగా మారడంతో తప్పులు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజల అభిప్రాయాలతో సమగ్ర సర్వే చేపట్టాలని కోరారు. బీహార్, తెలంగాణ కుల సర్వేలను అధ్యయనం చేసి, కులాలు, ఉపకులాలతో కూడిన డ్రాప్‌డౌన్ విధానం అమలు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం, సంక్షేమ పథకాల రూపకల్పనకు కుల గణన కీలకమని తెలిపారు.

## ప్రవక్త మహమ్మద్ ముస్తఫా నీ జన్మదిన సందర్భంగా పీస్ ర్యాలీ

కడప నగరంలో ఈ నెల 26న నిర్వహించనున్న ప్రవక్త మహమ్మద్ ముస్తఫా రసూలుల్లాహ్ నీ జన్మదిన పీస్ ర్యాలీని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని కడప జిల్లా ఎస్పీ నచికేత్‌ను కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. కడప నగరంలోని అల్మాస్‌పేట తాలీమ్ మసీదు వద్ద ప్రారంభమయ్యే ఈ పీస్ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని గుంత బజార్ మసీదు వరకు కొనసాగనుంది. ర్యాలీకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. శాంతియుత వాతావరణంలో ర్యాలీ జరిగేలా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. శాంతి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా పీస్ ర్యాలీ విజయవంతం కావాలని మాధవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.



## విజయసాయికి రెడ్యం సవాల్.. జగన్‌పై ఆరోపణలు నిరూపించాలి




**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 26** కడప: వైఎస్ జగన్ క్రిస్టియన్ మతంలోకి మార్పిడులకు పాల్ప డ్డారంటూ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలను దమ్ము, ధైర్యం ఉంటే నిరూపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు. కడపలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో వేలాది హిందూ దేవాలయాల నిర్మాణం, వేదవిద్వత్ సదస్సులు, జాతీయ గోసమ్మేళనం వంటి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో 2,534 దేవాలయాల నిర్మాణానికి జగన్ ప్రభుత్వం కృషి చేసిం దన్నారు. జగన్ ఇతర మతాల వారిని క్రిస్టియన్ మతంలోకి మార్చినట్లు ఆధారాలు చూపా లని, లేకుంటే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించేందుకు టెండర్లు పిలిచినా ఒక్క టెండర్ కూడా రాలేదని, ఇది ప్రతిపక్ష నేతగా జగన్ సాధించిన విజయమని రెడ్యం పేర్కొన్నారు. జగన్‌పై విజయసాయిరెడ్డి చేస్తున్న విమర్శలు ఆకాశంపై ఉమ్మి వేయడమేనని అన్నారు.

## డీజెలకు అనుమతి లేదు




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 26:** వినాయక చవితి ఉత్సవాలకు డిజె సౌండ్లకు ఎలాంటి అనుమతులు ఇవ్వమని ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు నిర్వహించబోతున్న నిర్వాహకులు అందరికి పోలీస్ స్టేషన్ ఆవరణములో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో విగ్రహాలు నెలకొల్పే ముందు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కడమల కాల్వ ఎస్సీ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 26 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాల్వ గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ కాలనీలో ఆర్సిఎం చర్చి దగ్గర ఉన్న బోర్ ద్వారా కాలనీకి నేటి సరఫరా జరుగుతూ ఉంది. గత మూడు రోజులుగా బోరు చెడిపోవడంతో, అర కిలోమీటర్ దూరంలో ఉన్న ఎరుకల కాలనీ నుండి మహిళలు నీళ్లు తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బోరును మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం ఆగస్టు 26(నంది పత్రిక)** లోక కల్యాణం కోసం దేవస్థానం (26.08.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# "రజకుల సంక్షేమానికి, ఆధ్యాత్మిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది:

## కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆదోని పట్టణంలో రజక కుల గురువైనటువంటి మడివాళ మాచర్ల స్వామివారి దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మరియు రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి (సావిత్రమ్మ) బిజెపి సీనియర్ నాయకులు విట్టా రమేష్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ లోకేశ్వరి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సభను ఉద్దేశించి చేసిన ముఖ్య అంశాలు కుల గురువుల ఆశీస్సులు: రజకుల ఆరాధ్య దైవం, కుల గురువు శ్రీ మడియాల మాచర్ల స్వామివారి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో సంతోషకరమని, స్వామివారి దివ్య ఆశీస్సులతో సమాజంలో రజకులు ఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి మద్దతు: ఆదోని పట్టణంలో నిర్మాణమవుతున్న ఈ దేవాలయం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా రజక సోదరుల ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, ఆలయ నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో బీసీల సంక్షేమం: బీసీల ఆత్మగౌరవానికి, అభివృద్ధికి పెద్దపీట వేసేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని, రజక కార్పొరేషన్ ద్వారా సామాజిక వర్గానికి రావాల్సిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సంఘ నాయకులకు అభినందనలు: పట్టణంలో భక్తిశ్రద్ధలతో మడియాల మాచర్ల స్వామివారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రజక సంఘ ప్రతినిధులకు, స్థానిక పెద్దలకు మరియు భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు మురళి,దేవేంద్ర,మహాదేవ, రాజశేఖర్ ,ఉపేంద్ర,చంద్ర, అబ్దుల్లా,కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భూమి పూజను విజయవంతం చేశారు.

# రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూలు సిటీ నందిపత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గ పరిధిలో ప్యాలకుర్తి గ్రామంలో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ, 'రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ:"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాబోయే రోజుల్లో కూడా కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. ప్యాలకుర్తి గ్రామంలో 90 లక్షలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి , స్థానిక టీడీపీ నాయకులు ,తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్ మరియు క్లస్టర్ ఇన్చార్జీలు, జనసేన-భాజపా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నేపాల్ వరదలతో భారీగా ఆస్తి,ప్రాణ నష్టం

మెరుపు వరదలపై నేపాల్ ఎంబసీ బుధవారం సాయంత్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. నేపాల్‌లో భారీ వరదలు సంభవించాయని, వరదల్లో భారీగా ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు పలువురు గల్లంతయ్యారని వెల్లడించింది. ఇళ్లు, రోడ్లు, వంతెనలు, హైడ్రోపవర్ ప్రాజెక్టులకు భారీ నష్టం జరిగిందని పేర్కొంది. నేపాల్ భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపట్టాయని తెలిపింది. దిగువ ప్రాంతాలకు వరద ముప్పుపై నేపాల్ ప్రభుత్వం అలర్ట్ చేసిందని వెల్లడించింది. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొంది. విదేశీ సాయం అవసరంపై ఖాట్మాండు నుంచే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. భారత్‌తో సమన్వయానికి సిద్ధంగా ఉన్నామని నేపాల్ ఎంబసీ స్పష్టం చేసింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కరువు నష్టం పంటల పరిశీలన సందర్భంగా కోడుమూరు మండలంలోని కోడుమూరు గ్రామంలో కౌలు రైతులు కృష్ణ తోటన్న అయినా రైతులు చేసిన పొలంలో ఉల్లి పంట పరిశీలనకు వెళ్లడం జరిగింది అందులో మూడవ వంతు ఉల్లిపాయ మొత్తం ఎండిపోయింది ఇప్పటికే ఉల్లి విత్తనాలకు మందులకు కూలీలకు 50 వేలకు పైగా ఖర్చు చేశామని వారి కుటుంబ సభ్యులు తెలిపారు అప్పులు తెచ్చి మరి పంట సాగు చేశాము ప్రకృతి కనికరించక సకాలంలో వర్షాలు లేక ఎంతో ఇబ్బందుల్లో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు కర్నూలు జిల్లాలో వర్షాలు లేక రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోతున్నారు కరువు ప్రారంభమై పనులు లేక ఇటు వ్యవసాయ కూలీలు పేదలుఉపాదిలేక అల్లాడుతున్నారు రైతులు తమ పొలాల్లో ఉల్లి పత్తి మిరప వేరుశనగ సద్దలు జొన్నలు కందులు వంటి విత్తనాలు తెచ్చి పొలాల్లో వేస్తే వర్షా బాగా పరిస్థితుల వలన చిన్న మొలకలు వచ్చాయి గాని పంట ఎదుగుదల రాలేదు వేలాది రూపాయలు విత్తనాలకు మందులకు ఎరువులకు కూలీలకు ఖర్చు చేసి ఎంతో ఇబ్బందులపాలై నష్టపోతున్నారు రైతులు మరి ముఖ్యంగా కౌలు రైతులు కౌలు తీసుకున్న భారం ఒకపక్క తెచ్చిన అప్పులు తీర్చలేక మరోపక్క ఆత్మహత్యలకు గురవుతున్నారు . ప్రజలకు కావలసినటువంటి ఆహార ధాన్యాలు పండించడంలో రైతు గొప్పవాడు అలాంటిది సకాలంలో వర్షాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాలపై ఉంది నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు ఆలోచనతో కర్నూలు జిల్లాలో వేదవతి ప్రాజెక్టు తుంగభద్ర పై మెలిగనూరు దగ్గర ఒక ప్రాజెక్టు గుండ్రేవుల దగ్గర ఒక ప్రాజెక్టు నిర్మిస్తే దాదాపు కర్నూలు జిల్లాలోనే 50 టీఎంసీల నీళ్లు నిలుపుకోవడానికి అవకాశం ఉంటుంది వర్షాలు రాకపోయినా ఈ రిజర్వాయర్ల ద్వారా రైతాంగానికి సకాలంలో పంటలకు సాగునీరు గ్రామాలకు తాగునీరు అందించడానికి మంచి అవకాశం ఉంటుంది మన నెత్తిన తుంగభద్ర నది ఉన్నా పెద్ద ఎత్తున వర్షాలు వచ్చినా ఎక్కడ కూడా నీళ్లు నిలబెట్టుకోవడానికి అవకాశం లేదు ఉన్నటువంటి సుంకేసుల డ్యాము ఒకటిన్నర టీఎంసీకే పరిమితంగా ఉంది ఆ డ్యామ్ వల్ల ఎక్కువ శాతం రైతులకు లేదు అవే డ్యాములు పై ప్రాంతంలో కడితే కర్నూలు జిల్లాలో కరువు అనే పరిస్థితి ఉండదు రైతు బాగుంటేనే ఈ దేశం బాగుంటుంది దేశానికి వెన్నెముక అయినటువంటి రైతు ఈరోజు కండతడి పెడుతున్నాడు పెట్టిన పెట్టుబడులు రాక వ్యవసాయం అంటే భయపడుతున్నాడు 10 ఎకరాల పొలం ఉంటే ఆ రైతు 50 కుటుంబాలను సంవత్సరం పాటు ఉపాధి కల్పించి ఆదుకుంటాడు అదే రైతు యొక్క గొప్పతనం నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి లక్ష రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాజు గఫూర్ మియ. టి వీరన్న జిపి వీరన్న లక్ష్మన్న. రైతు సంఘం నాయకులు పాలకుర్తి మద్దిలేటి గంగాధర్ కొత్తూరు బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో రోడ్డు యాక్సిడెంట్లు నివారించడానికి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడండి

## భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగర లో (దాల్ మిల్లు )రాజీవ్ గృహకల్ప మరియు ఈ ప్రాంతంలో నివసిస్తున్న స్థానిక ప్రజలు ఈ మధ్యన స్థానికంగా జరుగుతున్న రోడ్డుయాక్సిడెంట్లను తలుసుకొని భయభ్రాంతులకు గురై కర్నూలు నుండి బళ్లారికి పోయి వచ్చే మార్గంలో ఈరోజు ఉదయము రోడ్డుమీద బైఠాయించి నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప మరియు పెద్దపాడు ఈ ప్రాంత వాసులు ప్రతినిత్యం ఏదో ఒక పనిమీద బయటికి పోయిన కుటుంబ సభ్యులు ఎలా వస్తారో ఏం జరుగుతుందో భయ భయముతో బ్రతుకుతున్న స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడాలని అలాగే ప్రతిరోజు రాత్రి పగలు తేడా లేకుండా రోడ్డు యాక్సిడెంట్లు జరిగి అంగవైకల్యం కలిగి కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయిన ఈ రాజీవ్ గృహకల్పలో సుమారు మూడువేల ఓట్లు ఉన్న సుమారు 1100 కుటుంబాలు పైన జీవిస్తున్నారు వీరంతా మట్టిపని హమాలి పని మెకానికులుగా చిన్నచిన్న వ్యాపారాలు ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న నిరుపేద ప్రజలు అని ఈ సందర్భంగా కనుక వీరికి ఈ ప్రాంతంలో కర్నూలు నుండి బళ్లారి గుంతకల్లు వివిధ ప్రాంతాలకు బస్సులు లారీలు వివిధ వాహనాలు రావడము పోవడం అధికంగా తిరుగుతుంటాయి ఆ సందర్భంలో రాత్రిపూట కళ్ళు కనపడక వాహనాలు స్పీడ్ గా వచ్చిన సందర్భంలో వాహనాలు కంట్రోల్ కాక ఇక్కడ నివసిస్తున్న వారు పెళ్లి పనిమీదను వ్యాపారం పని మీదను కూలి పనికి గాని లేదంటే గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం కొరకు ఆసుపత్రికి పోయే సందర్భంలో యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు అంగవైకల్యం పొందిన వారు ఉన్నారు కనుక త్వరగా ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్ వేసి ఈ ప్రాంతంలో (రోడ్డుకి ఇరువైపులా లైట్స్) రోడ్డు వెంబడి బటర్ఫ్లై లైట్స్ వేసి వీరి ప్రాణాలు కాపాడాలని అలాగే ఇక్కడ అండర్ బ్రిడ్జి గాని ఫ్లైఓవర్ బ్రిడ్జి గాని నిర్మించి స్థానిక ప్రజల భయభ్రాంతులకు గురి కాకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ కోరుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సమితి నాయకురాలు పి రబియా యన్ . పద్మావతి అనిల్ నాగేష్ మోహన్ దాస్ చంద్ర మహమ్మద్ బన్నీ షాకీర్ వీరేష్ విజయ్ గౌస్ పాల్గొన్నారు.

# ప్రముఖ నిర్మాత దిల్ రాజు, హీరో వంశీకృష్ణ రాక..

**పోరుమామిళ్ల, ఆగస్ట్ 26 (నంది పత్రిక ):** ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు, యువ హీరో వంశీకృష్ణ గురువారం పోరుమామిళ్లకు రానున్నారు. పట్టణంలోని జె.ఎస్.ఆర్. నగర్‌లో నిర్మించిన శ్రీ పట్టాభిరామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వారు హాజరుకానున్నారు. ఆలయ స్థలదాత, నిర్మాణ వ్యవస్థాపకులు జడపోలు శ్రీరామ్ , ఆలయ అధ్యక్షులు దేరంగుల గురయ్య మరియు మరియు ఆలయ గౌరవ సలహాదారుడు జడపోలు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు జడపోలు శ్రీరామ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ వ్యవస్థాపకులు మరియు కమిటీ సభ్యులు కోరుతున్నారు.



# హృదయాలను బరువు ఎక్కిస్తున్న ఇరుముడి

## కుల మతాల హద్దులు దాటిన ఇరుముడి ప్రభంజనం




**నంది పత్రిక ఆత్మకూరు..** రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఇరుముడి చిత్రం సృష్టిస్తున్న సెంటిమెంట్ సునామీ థియేటర్ల వద్ద కంటిపాపలను తడిసిముద్ద చేస్తోంది. ఆత్మకూరులోని ప్రధాన థియేటర్లలో ఏ వర్గం, ఏ మతం అనే తేడా లేకుండా ప్రజలు కులమతాలకు అతీతంగా తరలివచ్చి ఈ చిత్రాన్ని వీక్షిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనవుతున్నారు. దర్శకుడు ఎంచుకున్న కంటెంట్, కథను నడిపించిన తీరు సమాజంలోని సరిహద్దులను చెరిపివేసి, ప్రతి ఒక్కరినీ కథలో భాగస్వాములను చేసింది. ఈ సినిమా చూసి బయటకు వస్తున్న ప్రేక్షకుల ముఖాల్లో ఒక రకమైన తృప్తి, హృదయం బరువులెక్కిన భావన స్పష్టంగా కనిపిస్తున్నాయి. రవితేజ కుమార్తెగా నటించిన చిన్నారి పాత్ర పండించిన కన్నీటి కాథ చూసి థియేటర్ నుంచి బయటకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ చిన్నారి నటన గురించే మాట్లాడుకుంటున్నారు. "ఇది కేవలం ఒక సినిమా కాదు, మన ఇంట్లో జరిగినంతగా ప్రతీ సన్నివేశం అనుభూతికి గురిచేసింది" అని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. తండ్రీకూతుళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధం, క్లిష్ట సమయంలో అయ్యప్ప స్వామిపై ఆ చిన్నారి చూపిన అపారమైన నమ్మకం తమను తీవ్రంగా కదలిచివేశాయని, పతాక సన్నివేశాల్లో వెక్కి వెక్కి ఏడవకుండా ఉండలేకపోయామని పలువురు ప్రేక్షకులు ఉద్వేగంతో వెల్లడించారు. ముఖ్యంగా నేటి వేగవంతమైన జీవితంలో మరుగున పడిపోతున్న కుటుంబ బంధాలను, విశ్వాసాన్ని ఈ చిత్రం మళ్లీ గుర్తుచేసిందని ప్రేక్షకులు కొనియాడుతున్నారు. భక్తి అంటే కేవలం ఆచారమే కాదు, అది కష్టాల్లో ఉన్నప్పుడు మనిషికి కొండంత అండగా నిలిచే నమ్మకమని ఈ సినిమా నిరూపించిందని చెబుతున్నారు. రవితేజ అనుభవజ్ఞుడైన నటుడిగా తండ్రి వేదనను, కథానాయిక కుటుంబానికి అండగా నిలిచే తల్లి పాత్రను కళ్లకు కట్టగా, వారి కుమార్తెగా నటించిన పాప నటన సినిమాకే హైలైట్‌గా నిలిచిందని ప్రేక్షకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి 'ఇరుముడి' చిత్రం థియేటర్లకు వచ్చిన ప్రతి ఒక్కరి హృదయాల్లో ఒక చెరిగిపోని ముద్ర వేస్తూ, అందరి చేత ప్రశంసలు పొందుతోంది.

# నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలి.

## నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 26 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తాతయ్య గుంట, ఎల్ఐసి రోడ్డు, ప్రకాశం రోడ్డు, దాసరి మఠం వార్డులలో జరుగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ కేంద్రాలను ఓటర్ల నమోదు అధికారి జయకృష్ణ పరిశీలించారు. విచారణ సమయంలో ఓటరు సమర్పించిన ఆధారములను, ఓటరు ఇచ్చినటువంటి రసీదును, సదరు ఓటరు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారంను, హాజరు పట్టికను, బిఎల్ఓ డిక్లరేషన్, విచారణ నివేదికను అన్నీ కూడా సక్రమంగా ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఓటరుకు ఎందుకు నోటీసు వచ్చిందో వివరించాలని, వారి నుండి సంబంధిత డాక్యుమెంట్లను కలెక్ట్ చేసుకుని విచారణ పూర్తి చేయాలని ఏఈఆర్ఓ లను సూపర్వైజర్ లను బిఎల్ఓ లను ఆదేశించారు. విచారణ చేయు అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు ఒకవేళ షెడ్యూల్ తేదీ కన్నా ముందుగానే విచారణకు హాజరు అయినట్లయితే వారి నుండి ఆధారములు సేకరించి, సంతకం మరియు గ్రూప్ ఫోటో తీసుకొని ఫైలింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశిల్దార్ సుధాకర్ నాయక్, డి.ఈ.మహేష్, పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలోహుండీల లెక్కింపు



**శ్రీశైలం ఆగస్టు 26 (నంది పత్రిక)** (26.08.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,88,89,846/-లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో ( 22.07.2026 నుండి 25.08.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 87 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 250 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 540 - యుఎస్ఏ డాలర్లు, 1610 యు.ఏ.ఇ దిర్హామ్స్, 20 - సింగపూర్ డాలర్లు, 140 ఇంగ్లాండు పౌండ్స్, 21 మలేషియా రింగిట్స్, 10 సౌదీరియాల్స్, 109- బహ్రైన్ దినార్, 100 ఓమన్ బైసా, 5 ఓమన్ రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు , ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని, శ్రీమతి ఉప్పుటూరి సుబ్బలక్ష్మి, శ్రీమతి. పి.యు. శివమ్మ పర్యవేక్షించారు. అదేవిధంగా హుండీల లెక్కింపులో పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.



నంది

గురువారం 27 - 08 -2026

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా జవాబుదారీతనాన్ని పాటించాలి

### హియరింగ్ కేసుల పరిష్కారంపై వేగం పెంచాలి : ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి

### -జిల్లాలో సమర్థవంతంగా సర్ ప్రక్రియ జరుగుతుంది

### క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియాలి

**నంద్యాల . ఆగస్ట్ 27 . (నంది పత్రిక ):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్ -2026) ప్రక్రియలో ప్రతి దశలోనూ పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ మరియు ఇతర ఎన్నికల విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డి ఆర్ ఓ రాము నాయక్, వీఆర్వోలు, ఏ ఈ ఆర్ ల తో సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి సమీక్షించారు.. ఎన్నికల విధుల పరిశీలనలో భాగంగా బీఎల్ఓల పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, ఫారమ్ల పరిష్కారం, నోటీసుల విచారణ తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకురాలు లిమాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పరిశీలనలో బీఎల్ఓలు తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, అవసరమైన ఆధారాలు మరియు పత్రాలను సక్రమంగా సేకరిస్తూ సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. లిరాజకీయ పార్టీలు లేవనెత్తుతున్న ప్రశ్నలు, సందేహాలను నివృత్తి చేయడంలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.జిల్లా కలెక్టర్ రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్గా పనిచేసిన అనుభవాన్ని వినియోగిస్తూ సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. లిప్రణాళిక, శిక్షణ అంశాలను కలెక్టర్ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో వాటిని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. లిమరణించిన వారి పేర్లను ఏఎస్డీ జాబితా నుంచి తొలగించే సమయంలో రాజకీయ పార్టీలతో స్పష్టమైన కమ్యూనికేషన్ కొనసాగించాలని తెలిపారు.



లిడెత్ సర్టిఫికెట్, కుటుంబ సభ్యుల డిక్లరేషన్, అవసరమైన సందర్భాల్లో వీఆర్వో సమక్షంలో పంచనామా వంటి ఆధారాలను పరిశీలించిన అనంతరమే తొలగింపు ప్రక్రియ చేపట్టాన్నారు. లిగతంతో పోలిస్తే ఫారమ్-7 ద్వారా పేర్ల తొలగింపునకు వచ్చే అభ్యర్థనలు తగ్గడం బీఎల్ఓలు ఏఎస్డీ జాబితా ఆధారంగా మరణించిన ఓటర్లను ముందుగానే గుర్తించి, ఓటర్ల జాబితాను సమర్థవంతంగా ప్యూరిఫికేషన్ చేస్తున్నారనడానికి నిదర్శనమని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే వారపు సమావేశాలను కేవలం తహసీల్దార్ల స్థాయిలో కాకుండా ఈఆర్ఓలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. నో-మ్యాపింగ్, లాజికల్ ఎర్రర్స్కు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా షెడ్యూల్ చేసి, నిర్ణీత 24 నుంచి 48 గంటల వ్యవధిలో కలెక్టర్ లాగిన్కు పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి హియరింగ్స్ ను త్వరితగతిన పూర్తి చేసి, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ను నిబంధనల ప్రకారం పరిశీలించి వేగంగా డిస్పోజల్ చేయాలని సూచించారు.లిఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోని పారదర్శకంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్యూరికేషన్, ఎన్నికల విధులను పగడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘం సూచించిన సవరించిన షెడ్యూల్ ప్రకారం వేగంగా కొనసాగుతోందనీ ఎన్నికల పరిశీలకురాలకు తెలిపారు. లిఅర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితాను పారదర్శకంగా, నిష్పాక్షికంగా శుద్ధి చేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు.ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయిందన్నారు

ా×= ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని 6,066 మంది, లాజికల్ డిస్క్రెపెన్సీస్ ఉన్న 74,217 మంది కలిపి మొత్తం 80,283 మంది ఓటర్లకు 100 శాతం నోటీసులు జారీ చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 36,382 హియరింగ్స్ నిర్వహించి, సంబంధిత ఆధారాలను సేకరించామని అన్నారు. లిప్రస్తుతం ప్రతి కేసుకు సంబంధించి దీూా నివేదికతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 13 రకాల ప్రామాణిక పత్రాలలో ఏదో ఒకదానిని సేకరించి విచారణలను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. లిపెండింగ్లో ఉన్న ఫారమ్-6 ఫారమ్-7లో ఫారమ్-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ చివరి తేదీ ఆగస్టు 30,

క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం చివరి తేదీ: సెప్టెంబర్ 28

తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్ 3 ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు, బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేస్తూ క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడడంతో పాటు, అనర్హులు అయిన మరియు డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. లిభారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం పనిచేస్తోందన్నారు.

# దాడి కేసులో నిందితుడు అరెస్ట్.

**నంద్యాల క్రైమ్. ఆగస్ట్ 26. (నంది పత్రిక ):**నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులపై కత్తులు, రాళ్లతో దాడి కేసులో - నిందితులను అరెస్టు చేసినట్టు వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైమ్ నెంబర్.88/2026 యు/ఎస్ ఈ సి 191(1), 191(2), 118(1), 109(1) ఆర్/డబ్ల్యూ 190 బి ఎన్ ఎస్

ఫిర్యాది : గుర్రం పశుపతి, వయస్సు 32 సం..లు, తండ్రి లేట్ రాజగోపాల్, బైటుపేట నంద్యాల టౌన్

ముద్దాయిలు:

1) ఎరుకలి సురాసుర సురేష్ ఏ ఎరుకలి సురేష్ ఏ మారి, వయస్సు 27 సం..లు, తండ్రి లేట్ వెంకట సుబ్బయ్య, బైటిపేట, నంద్యాల టౌన్,

2) సురాసుర చరణ్ ఏ చరణ్, వయస్సు 19 సం..లు, తండ్రి వెంకట రమణ,ఏ పాండు, బైటిపేట, నంద్యాల టౌన్,

3) ఎం.దుర్గా ఆకాష్, వయస్సు 19 సం..లు తండ్రి



వెంకట రమణ, బైటిపేట, నంద్యాల పట్టణం.

4) గుండి చరణ్, వయస్సు 19 సంవత్సరాలు తండ్రి సురేష్, పులిమద్ది గ్రామం, నంద్యాల మండలం.

మరియు నలుగురు జువైనల్స్ ను అదుపులోకి తీసుకోవడమైనది. నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్గేట్ సమీపంలో 24.08.2026 తేదీ రాత్రి సుమారు 10.55 గంటల సమయంలో పాత గొడవల నేపథ్యంలో బైటిపేటకు చెందిన గుర్రం పశుపతి మరియు అతని తమ్ముడు మనోహర్ లపై ఒక వర్గానికి చెందిన నిందితులు మొత్తం 9 మంది కలిసి గుర్రం పశుపతి మరియు అతని తమ్ముడు మనోహర్ లను దుర్భాషలాడుతూ, చంపుతామని బెదిరించి, కత్తులు మరియు రాళ్లతో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైటిపేటకు చెందిన గుర్రాల పశుపతి (32) మరియు అతని తమ్ముడు మనోహర్ గాయపడ్డారు. బాధితుడి గుర్రం పశుపతి ఫిర్యాదు మేరకు సీఐ నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్లో అటెంప్ట్ మర్డర్ క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన పరిస్థితులు, సాక్షుల వాంగ్మూలాలు, మరియు ఇతర ఆధారాలను సేకరించడమైనది. దర్యాప్తులో బాగంగా ఈదినం అనగా 26.08.2026 వ తేదీ సాయంత్రం 6.00 గంటలకు నంద్యాల టౌన్ బైటిపేటలో బ్రహ్మంగారి గుడి దగ్గర పై కేసులోని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని విచారించి రిమాండుకు పంపించము జరుగుతుంది.

# పేరుకే కీసర సర్కిల్ ఆఫీస్.. కీసరలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ?

### గ్రేటర్ హైదరాబాద్లో విలీనం తర్వాతా అదే తీరు?

### అధికారి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి!

### ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే లేడా?

**కీసర:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చిన తర్వాత కీసరలో పాలన మరింత పటిష్టం కావాల్సి ఉండగా.. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై మాత్రం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పేరుకే సర్కిల్ ఆఫీస్.. కానీ సమస్య చెప్పేందుకు అధికారులు అందుబాటులో ఉండరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "అధికారి ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియదు. సమస్య చెప్పేందుకు కార్యాలయానికి వస్తే ఎవరిని కలవాలో అర్థం కావడం లేదు" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలపై ఇప్పటికే అనేక ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కార్యాలయంలోనే అందుబాటులో లేకపోతే.. అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించేది ఎవరు?

**పేరుకే సర్కిల్ ఆఫీస్.. అధికారుల జాడ కరువు!**

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన కార్యాలయంలోనే అధికారులు అందుబాటులో లేకపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అధికారులు జవాబుదారీగా




ఉండాలా? లేక అధికారులు ఎవరికి జవాబుదారీగా ఉండాలా? అని నిలదీస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చిన కీసరలో పరిపాలనపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు విధిగా కార్యాలయంలో అందుబాటులో ఉన్నారా? ప్రజల ఫిర్యాదులపై ఎంతవరకు స్పందిస్తున్నారు? అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొంటారా?**

ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నా స్పందన లేకపోతే.. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు ఎందుకు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కీసర టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారుల గుండెల్లో గుబులు పుట్టేలా.. ఇకనైనా కఠిన పర్యవేక్షణ ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల సమస్యలకు సమాధానం చెప్పేది ఎవరు?**

**అక్రమ నిర్మాణాలను అడ్డుకునేది ఎవరు?**

**కార్యాలయంలో అధికారి అందుబాటులో ఉండేది ఎప్పుడు?**

**పేరుకే సర్కిల్ ఆఫీస్.. టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ?**

## సభత్వ నమోదు పై ఏ పి జె ఎఫ్ కమిటీ సమావేశం

**బనగానపల్లె ఆగష్టు 26 నందిపత్రిక** నంద్యాల జిల్లా ఏ పి జె ఎఫ్ కన్వీనర్ మద్దయ్య యాదవ్ అధ్యక్షతన బనగానపల్లె లో బుధవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు




రాయలసీమ ఇన్చార్జి జయరాజ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జి చంద్రయ్య ఏపీ బీజేఎ రాష్ట్ర నాయకులు ప్రసాద్ హాజరయ్యారు ఈ సమావేశంలో జిల్లా మహాసభల ఏర్పాటు, సభ్యత్వ నమోదుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిజాముద్దీన్, మౌలాలి, జిల్లా కోకన్వీనర్ శివ, నంద్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏ జగన్మోహన్,మస్తాన్, సుబ్బరాయుడు, రాజు, ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీనివాసులు నాయకులు నాగరాజు ఇస్మాయిల్, బనగానపల్లె నియోజకవర్గం నాయకులు చంద్రశేఖర్ సురేష్ లింగాధర్ ఖాసిం, నాగేంద్ర నందికొట్కూరు నియోజకవర్గం నాయకులు పాములపాడు, చంద్రయ్య నాయక్ , ఆత్మకూరు నాయకులు రంగస్వామి, జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు వివిధ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## శుభాకార్యానికి హాజరైన చల్లా శ్రీలక్ష్మి

**బనగానపల్లెఆగష్టు 26నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ చల్లా భగీరథ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.అనంతపురం జిల్లా వెంకటాపురం వెంకట రమణారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి ముందుగా



బనగానపల్లె లోని ఫంక్షన్ హాల్ చేరుకున్న, చల్లా శ్రీలక్ష్మీ కి వెంకట రమణరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు సాదరంగా ఆహ్వానం పలకారు. అనంతరం ఆమె కళ్యాణ మండపం చేరుకుని, నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మి అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

## జగన్నాథ గట్టు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి ఆధ్వర్యంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథ గట్టు సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా



మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులను గుర్తించేందుకు బ్రీత్ అనలైజర్తో పరీక్షలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడిన వారిపై నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు కర్నూలు తాలూకా పోలీసులు సూచించారు.

## సర్-2026 ప్రక్రియపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల పరిశీలకురాలు ప్రశాంతి సమావేశం




**నంద్యాల . ఆగస్ట్ 27 . (నంది పత్రిక )::** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్2026) ప్రక్రియలో భాగంగా ఎన్నికల పరిశీలకురాలు, పి. ప్రశాంతి ఆధ్వర్యంలో ఆగస్టు 25న రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో నోటీసుల విచారణ, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన తదితర అంశాలపై చర్చించారు.నోటీసుల విచారణ సమయంలో సంబంధిత ఓటర్ల నుంచి అవసరమైన పత్రాలు, ఆధారాలను సేకరించి, విచారణ ప్రక్రియలో భాగంగా పరిశీలించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు గడువు 30-08-2026 వరకు ఉన్నందున, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఈ విషయాన్ని తెలియజేసి, అవసరమైన క్లెయిమ్స్, అభ్యంతరాలను సంబంధిత ఎన్నికల నమోదు అధికారి లకు సకాలంలో అందించేలా అవగాహన కల్పించాలన్నారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు తుది ఓటర్ల జాబితాలో చేర్చేలా, గడువులోగా అందే క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలన్నారు. సర్2026 ప్రక్రియలో నోటీసుల విచారణ, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం తదితర అన్ని దశల్లో ఎన్నికల యంత్రాంగానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం, సమన్వయం అందించాలని ఎన్నికల పరిశీలకురాలు కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని సర్2026 ప్రక్రియకు సంబంధించి తమ అభిప్రాయాలను తెలియజేశారు.



## వైభవంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**హోళగుంద .నంది పత్రిక. ఆగస్టు : 26** హోలగుంద మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో బుధవారం మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మక్కామదీనా మసీదుల ప్రతిరూపాలను అందంగా



అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. గ్రామంలో మతసామరస్యాన్ని చాటుతూ వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

# పోలీసు కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా నంద్యాలలో

## సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ను ప్రారంభించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్






**నంద్యాల క్రైమ్. నంది పత్రిక:** నంద్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది.పోలీసు సిబ్బంది నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సేవలందిస్తున్నారు. వారి కుటుంబాలకు అవసరమైన నిత్యావసరాలు, ఇతర వస్తువులు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు.ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లోని పాత జిల్లాలన్నింటిలోనూ ఇప్పటికే ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్లు విజయవంతంగా సేవలు అందిస్తున్నాయి.నూతన జిల్లాల రూపకల్పన తర్వాత, కొత్త జిల్లాల్లోనూ ఈ క్యాంటీన్ సేవలను విస్తరించడంలో భాగంగా నంద్యాలలో దీనిని అందుబాటులోకి తెచ్చారు.పోలీస్ శాఖలోని సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు ఏ ర్యాంక్ వారైనా ఈ క్యాంటీన్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే, ప్రత్యేక రీటైల్ క్యాంటీన్ రేట్లకే నాణ్యమైన వస్తువులను సిబ్బంది కొనుగోలు చేయవచ్చు.ఏదైనా నిర్దిష్టమైన వస్తువు స్టాక్‌లో లేకపోతే, ముందస్తు రిక్వెస్ట్ ఆధారంగా ప్రత్యేకంగా తెప్పించే వెసులుబాటును కూడా కల్పించారు.ఈ క్యాంటీన్‌లో పోలీసు కుటుంబాలకు అవసరమైన వివిధ రకాల నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, వ్యక్తిగత వినియోగ వస్తువులు ఫ్రిడ్జ్, ఏసీ, కూలర్లు, ఫ్యాన్లు, టీవీల వంటి పెద్ద ఎలక్ట్రానిక్స్ తదితరాలను వస్తువులను అందుబాటులో ఉంచడం జరిగింది. పోలీసు సిబ్బంది బయటకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే అవసరమైన వస్తువులు లభించే విధంగా ఈ సెంట్రల్ పోలీస్ క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఆల్ ఇండియా సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ప్రామాణిక రేట్ల ప్రకారమే ఇక్కడ కూడా అమ్మకాలు జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఖాదర్ భాషా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , పోలీస్ వెల్ఫేర్ ఆర్ ఐ విజయ నరసింహ ,జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ ,ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



# పేద ముస్లిం మహిళా వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన 38వ వార్డు టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.



**నంద్యాల . నంది పత్రిక:** నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు నివాసం ఉంటున్న షేక్ మహమ్మద్ గౌస్, గౌసియ కూతురు వివాహానికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు అందజేశారు . ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ స్థానిక మంత్రి ఎన్ఎండి.ఫరూక్, వారి కుమారులు ఎన్ ఎం డి. ఫిరోజ్, ఎన్ ఎం డి.ఫయాజ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని ఆయన అన్నారు. ఇప్పటికి 36 పేద మహిళా వివాహాలకు ఆర్థిక సహాయం అందజేశాము అని ఇది 37వ వివాహం అని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చిత్రాన్ని అద్భుతమైన పెన్సిల్ ఆర్ట్‌గా రూపొందించిన ప్రముఖ శిల్పి శ్రీనివాస్ ఉడయార్

### కళాకారుడి ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: బ్యూరో చీఫ్ ఆగస్టు 26, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చిత్రాన్ని తాడేపల్లిగూడెంకు చెందిన ప్రముఖ శిల్పి శ్రీనివాస్ ఉడయార్ తన కళా ప్రతిభతో అద్భుతమైన పెన్సిల్ ఆర్ట్‌గా రూపొందించారు. ఆ చిత్రాన్ని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా కళాకారుడు రూపొందించిన పెన్సిల్ ఆర్ట్ చిత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. అత్యంత నైపుణ్యం, సృజనాత్మకతతో తన చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్‌గా రూపొందించినందుకు శిల్పి శ్రీనివాస్ ఉడయార్‌ను జిల్లా కలెక్టర్ అభినందించి, ప్రశంసించారు. కళ, సంస్కృతిని పరిరక్షించడంతో పాటు వాటిని మరింతగా అభివృద్ధి చేయడంలో కళాకారుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన కళాకారులను గుర్తించి, వారి కళా నైపుణ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. సమాజంలో కళలకు, కళాకారులకు తగిన గౌరవం లభించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిల్పి శ్రీనివాస్ ఉడయార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కృతజ్ఞతలు తెలిపారు. కళాకారులను గుర్తించి, గౌరవిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్‌కు తన కళ ద్వారా కళా సత్కారం చేయాలనే ఉద్దేశంతో పెన్సిల్ ఆర్ట్‌ను రూపొందించి అందజేసినట్లు ఆయన తెలిపారు. తాను శిల్పకళలో కొనసాగుతూనే, శిల్పకళలో అంతర్లీనంగా ఉన్న చిత్రకళపై కూడా ఆసక్తితో పనిచేస్తున్నానని, ఆ నైపుణ్యంతోనే జిల్లా కలెక్టర్ చిత్రాన్ని పెన్సిల్ ఆర్ట్‌గా రూపొందించినట్లు శ్రీనివాస్ శిల్పి ఉడయార్ వివరించారు. శ్రీనివాస్ ఉడయార్ శిల్పకళలో మూడో తరానికి చెందిన కళాకారుడు. అంతర్జాతీయ శిల్పిగా పేరుపొందిన స్వర్గీయ ఆచార్య డా.శ్రీనాథ రత్న శిల్పి ఉడయార్ మనవడు కాగా, అంతర్జాతీయ తొలి తెలుగు మహిళా శిల్పి, కళారత్న అవార్డు గ్రహీత దేవికా రాణి ఉడయార్ తనయుడు. తన కుటుంబం నుంచి సంక్రమించిన శిల్పకళా వారసత్వాన్ని కొనసాగిస్తూ, శిల్పకళతో పాటు చిత్రకళలోనూ తన ప్రతిభను చాటుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో నాట్యాచార్యుడు తగరం పూడి మురళీకృష్ణ, బాసిమ్ శెట్టి మధు, తదితరులు పాల్గొన్నారు.



# కోపల్లె గ్రామం బొండాడ డ్రైన్ పై నిర్మించిన నూతన బ్రిడ్జిని ప్రారంభించిన శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు





### ఆర్ అండ్ బి అధికారులను అభినందించినజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం (కాళ్ల) , ఆగస్టు 26, నంది పత్రిక** కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో బొండాడ డ్రైన్ పై నిర్మించిన నూతన బ్రిడ్జిని బుధవారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు, అతి తక్కువ సమయంలో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం ఇంకా పూర్తి కావలసి ఉందని, ప్రజల సౌకర్యార్థం రాకపోకలకుగాను ముందుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, వాహనదారులకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జి కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కోపల్లె బ్రిడ్జి మార్చి నెలలో పనులు ప్రారంభించి ఐదు నెలల కాలవ్యవధిలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దీనికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాని,ఆర్ అండ్ బి అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. ఇంకా అప్రోచ్ రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదని అవి పూర్తి కాగానే పెద్ద ఎత్తున ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు.ఈ లోపుగా ప్రజలకు సౌకర్యార్థం రాకపోకలకు గాను ప్రారంభించడం జరిగిందన్నారు. విజయవాడ చేరుకోవడానికి ఈ బ్రిడ్జి ముఖ్యమైన వారధి అన్నారు. భీమవరానికి చెందిన డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ఎన్నో మందులను కనుగొని కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారని వారి గౌరవార్థం ఈ బ్రిడ్జికి, దాని ప్రక్కన అభివృద్ధి చేయనున్న పార్కుకు ఆయన పేరు పెట్టాలని ఆలోచన ఉందన్నారు. ఉండి నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీరు, పాఠశాలల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇ ఇ ఎ.శ్రీనివాసరావు, డిఇ టీవీఎస్ ప్రసాద్, ఎ ఇ ఇ కే శ్రీహరి డిఇ రామరాజు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# ఎంపీ ల్యాడ్స్ పనుల్లో ఏలూరు ఎంపీ దూకుడు

### 95 శాతం పనులకు అనుమతులు

### రూ.2.88 కోట్ల కొత్త ప్రతిపాదనలు

### "దూకుడు" అంటే హీరో మహేష్ బాబు కాదు... "ఎంపీ మహేష్"

### హీరో మహేష్ దూకుడు - సినిమాల్లో..!!

### ఎంపీ మహేష్ దూకుడు - అభివృద్ధిలో..!!



**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 26 నంది పత్రిక** ఎంపీ ల్యాడ్స్ నిధులను అభివృద్ధి పనులకు సద్వినియోగం చేయడంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ దూకుడుగా ముందుకు సాగుతున్నారు. గత రెండేళ్లలో పార్లమెంటు పరిధిలో సుమారు రూ.9.38 కోట్ల విలువైన 102 పనులకు ప్రతిపాదనలు పంపగా, 96 పనులకు దాదాపు రూ.9 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటిలో 65 పనులు పూర్తికాగా, మరో 31 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.2024-25లో రూ.4.45 కోట్లు, 2025-26లో రూ.4.93 కోట్ల విలువైన పనులకు అనుమతులు లభించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ల్యాబొరేటరీలు, ఆసుపత్రుల్లో పరికరాలు, అంబులెన్స్‌లు, క్రీడా సదుపాయాలు, వీధిలైట్లు, రహదారులు, సామాజిక సంక్షేమ భవనాలు తదితర పనులకు నిధులు కేటాయించారు. ఏలూరు పట్టణంలో రూ.64 లక్షలతో పోలీస్ బ్యారక్స్ నిర్మాణం పూర్తయింది.వివిధ సామాజిక వర్గాల సంక్షేమ భవనాల కోసం తొమ్మిది పనులకు రూ.2.86 కోట్ల మేర నిధులు కేటాయించారు. అలాగే ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో 54 శ్మశానవాటికల అభివృద్ధి పనులు చేపట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటికే రూ.2.88 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చే వినతులకు అనుగుణంగా పనులు మంజూరు చేస్తూ, వాటి పురోగతిని ఎంపీ కార్యాలయం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. నిధుల దుర్వినియోగానికి తావులేకుండా పూర్తయిన పనుల మేరకే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.



# మావుళ్లమ్మ ఆలయంలో కియోస్క్ ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

### భక్తుల సౌకర్యార్థం కియోస్క్ మిషన్లు

### ఆన్‌లైన్ సేవలు ఇక మరింత సులభం

### మావుళ్లమ్మ ఆలయంలో ఆధునిక సౌకర్యం

**భీమవరం బ్యూరో చీఫ్ ఫోటో ఆగస్టు 26 నంది పత్రిక** భీమవరం పట్టణంలోని మావుళ్లమ్మవారి దేవస్థానంలో భక్తులకు మరింత సులభతరంగా సేవలు అందించేందుకు కియోస్క్ ఆన్‌లైన్ మిషన్లను ఏర్పాటు చేశారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు కరూర్ వైశ్య బ్యాంకు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కియోస్క్ మిషన్లను స్థానిక శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులు వివిధ సేవలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందేందుకు ఈ కియోస్క్ మిషన్లు ఉపయోగపడనున్నాయి. ఆలయ సేవలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు ఈ విధానం దోహదపడుతుందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ :లిబి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ సేవలను సాంకేతికతతో అనుసంధానం చేయడం అభినందనీయమన్నారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా దేవస్థానంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్‌లి, ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం, ధర్మకర్తలు రామాయణం శ్రీనివాస్, ఉదిసి మీనాక్షి, అతికెల ఆంజనేయ ప్రసాద్, గొంతెన రమణ, అరసవల్లి సుబ్రహ్మణ్యం, పాపోలు ఏడుకొండలు పాల్గొన్నారు.



# గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 26: నంది పత్రిక** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి వేగంగా ముందుకు అడుగులు వేస్తున్నాము.





**పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**

**లోటు బడ్జెట్ ఉన్నను డబుల్ ఇంజన్ సర్కారులో అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు.**

**రెండు చిన్న గ్రామాల్లో రూ 5.06 కోట్లతో రహదారులు అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**

**ఏలూరు/నూజివీడు, బ్యూరో చీఫ్ ఆగస్టు 26: నంది పత్రిక** నూజివీడు మండలం మిట్టగూడెం నుండి అన్నారావుపేట వరకు, అన్నవరం నుండి వెంకటాయపాలెం ఓగిరాల తండా వరకూ బుధవారం రూ 5.06 కోట్లతో రహదారులు అభివృద్ధికి భూమిపూజలు, శంకుస్థాపన శిలాఫలకాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కొలుసు పార్థసారథి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. లోటు బడ్జెట్ ఉన్నను డబుల్ ఇంజన్ సర్కారులో అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని, రెండు చిన్న గ్రామాల్లో రూ 5.06 కోట్లతో రహదారుకు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నూజివీడు నియోజక వర్గానికి గ్రామీణ రహదారులకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు రూ 14 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ సీసీ రహదారులకు రూ 148 కోట్లు, ఆర్&బి శాఖ ద్వారా రూ 40 కోట్లతో పనులు పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. అభివృద్ధి, నాణ్యతలో నిర్లక్ష్యానికి తావులేదని, నిర్ణీత సమయంలోగా పూర్తిచేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని, ప్రజలు రుణం తీర్చుకునేందుకు రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, రాష్ట్ర అభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులుపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజా ధనంతో చేపడుతున్న పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వంలో జరుగుచున్న కార్యక్రమాలకు ఓర్వలేక అడ్డుతగులుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విధ్వంసం ప్రధానంగా కనిపించగా, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. పరిపాలన దక్షతగల ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## నేపాల్ వరదలతో భారత్ అప్రమత్తం

నేపాల్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటి వరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని, 400 మంది గల్లంతయ్యారని స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు. నేపాల్‌లో భారీ వరదల నేపథ్యంలో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. వరద నీరు రెండు రాష్ట్రాలకు వ్యాపించే అవకాశం ఉన్నందున నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు బిహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన బుధవారం అత్యవసర సమావేశం జరిగింది. జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. డ్యామ్‌లు, కరకట్టలపై 24 గంటల నిఘా పెట్టాలని, రాత్రివేళల్లోనూ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో లౌడ్‌స్పీకర్లతో హెచ్చరికలు జారీ చేయాలని, అత్యవసర పరిస్థితులకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి స్పష్టం చేశారు. నేపాల్ వరదల నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. . ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ముఖ్యమంత్రి యోగి బుధవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. గండక్, నారాయణి నదులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రభావంతో మహారాజ్‌గంజ్, కుషీనగర్ జిల్లాలలో వరదలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. స్థానిక యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

## ఆగస్టు 28 న మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 26 నంది పత్రిక** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గంలో 2వ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆగస్టు 28వ తేదీ (శుక్రవారం ) మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలంలో ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మున్సిపల్, మండల స్థాయి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. నరసాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# 22ఏపై రాద్ధాంతం వెనక కుట్ర?

**ప్రతిపక్షాల గొడవ ప్రజల కోసం కాదు!**

**కబ్జా భూములను 22ఏ నుంచి తప్పించేందుకు కొందరు నేతల కుట్ర కావొచ్చు**

**అన్ని జిల్లాల నుంచి 22ఏ జాబితాలు తెప్పించండి**

**మనం ఎన్ని ఎకరాలు పెట్టాం.. గత పాలకులు ఎన్ని ఎకరాలు పెట్టారో లెక్కలు తేలుద్దాం**

**అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి**

**సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆగస్టు 26 నంది పత్రిక** ప్రజలకు ఎక్కడా ప్రైవేటు ఆస్తుల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలని, అదే సమయంలో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 22ఏపై ప్రతిపక్షాల రాద్ధాంతం ప్రజల కోసం కాదని.. కొందరు నాయకులు, పార్టీలు తాము ఆక్రమించిన ప్రభుత్వ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించుకుని, కైవసం చేసుకునే కుట్ర కూడా ఉండవచ్చని సీఎం పేర్కొన్నట్టు తెలిసింది. ఆ ప్రయత్నాలను అడ్డుకోవాలని.. అన్ని జిల్లాల నుంచి నిషేధిత భూముల (22ఏ) జాబితాలను తెప్పించాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. మంగళవారం ఎంసీహెచ్‌ఆర్‌డీలోనిబోధి పెవిలియన్‌లో 'మూసీ రివర్ ఫ్రంట్' అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులు, కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అనంతరం 22ఏ అంశంపై రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు నారాయణరెడ్డి, మనూ చౌదరి, సీఎంవో అధికారులతో చర్చించారు. సుమారు 15 నిమిషాల పాటు జరిగిన ఈ చర్చలో 22ఏ వివాదం తలెత్తడానికి దారితీసిన పరిస్థితులు, ప్రతిపక్షాల ఆరోపణలపై ఆరా తీసినట్లు తెలిసింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై పూర్తిస్థాయిలో చర్చించేందుకు వీలుగా జిల్లాల నుంచి 22ఏ జాబితాలను తెప్పించాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం. '2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ హయాం లో ఎన్ని ఎకరాలు 22ఏ జాబితాలో పెట్టారు. 2023 డిసెంబరు 7 తరువాత ఎన్ని ఎకరాలు ఈ జాబితాలో చేరాయో స్పష్టమైన లెక్కలతో జాబితాలు సిద్ధం చేయాలి" అని సూచించినట్టు తెలిసింది. 22ఏపై ప్రతిపక్షాల రాద్ధాంతం వెనుక.. ప్రభుత్వ భూములను దక్కించుకునే కుట్ర ఉండొచ్చని పేర్కొన్నట్టు సమాచారం. ప్రజలను రెచ్చగొట్టి, ఆందోళన రేపి.. 22ఏ జాబితాల నుంచి భూములను తొలగించుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నించే అవకాశం ఉందని, దాన్ని అడ్డుకోవాలని సూచించినట్టు తెలిసింది.

**మూసీ భూసేకరణలో చిక్కులు రాకుండా చూడాలి** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు రెండు, మూడో దశ పనుల కోసం భూసేకరణ వేగవంతం చేయాలని అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రెండో దశ పనులకు త్వరగా టెండర్లు పిలవాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణకు స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని చెప్పారు. ఇందులో న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. మూసీ అభివృద్ధిలో భాగంగా చేపట్టే ప్రాజెక్టులకు అతి తక్కువ వడ్డీకి రుణ సదుపాయాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టిసారించాలని సూచించారు. మంచిరేవుల సమీపంలో ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తక్షణం టెండర్లు పిలవాలని ఆదేశించారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు..

# టిబెట్ భూకంపంతోనే వరదలు

టిబెట్‌లో సంభవించిన భూకంపం తమ దేశంలో వరదలకు కారణమై ఉండవచ్చని నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు. టిబెట్‌లో కొండచరియలు విరిగి పడి తమ దేశంలోని భోటేకోశీ నదిలో వరదలకు దారి తీశాయని ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు మంత్రి ఖనాల్ వివరించారు. టిబెట్‌లో నేడు ఉదయం 8.37 గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు ఏం జరిగిందనే దానిపై నిపుణులు పరిశీలిస్తున్నారు. మరోవైపు, వరదలు ముంచెత్తిన రసువా జిల్లాకు అనుకుని ఉన్న టిబెట్ గ్యిరోంగ్ పోర్టు ప్రాంతంపై భారీ వరద విరుచుకు పడ్డ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

÷శిపాల్-చైనా సరిహద్దుకు సమీపంలో మంచుచరియలు, కొండచరియలు విరిగిపడినట్టు శాటిలైట్ ఇమేజీల్లో కనిపించిందని నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది అంతకుముందే, లేండే నదికి అడ్డంగా మంచుచరియలు పేరుకోవడంతో అక్కడ భారీగా నీరు నిలిచిపోయిందని ఖత్మాండూ యూనిర్సిటీ ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. ఆ తరువాత అకస్మాత్తుగా మంచుచరియలు, కొండచరియలు పడిపోవడంతో ఎగువన ఉన్న లేండే నది నీరు భోటే కోశీ నదిలోకి పోటెత్తి ఆకస్మిక వరదలకు దారి తీసిందని చెప్పారు. ఆ సమయంలోనే టిబెట్‌లో భూకంపం సంభవించిందని వివరించారు. ఈ నేపథ్యంలో పూర్తి ఘటనా క్రమం ఎంటో తెలుసుకునేందుకు నేపాల్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. నేపాల్‌లో ప్రవహించే బోటే కోశీ నదికి లేండే ఓ ఉపనది. ఈ నది టిబెట్‌లో మొదలవుతుంది. సరిహద్దును దాటి నేపాల్‌లోకి ప్రవేశించాక భోటే కోశీ నదిలో కలుస్తుంది. అనంతరం భోటే కోశీ నది మరింత దిగవకు వచ్చేసరికి త్రిశూలీ నదిగా పిలుస్తారు. ఈ క్రమంలో త్రిశూలీ నది నేపాల్‌లోని దేవఘాట్ వద్ద కాళీ గండకి నదిలో కలిసి నారాయణి నదిగా భారత్‌లోకి (బిహార్) ప్రవేశిస్తుంది. భారత్‌లో దీన్ని గండక్ నదిగా పిలుస్తారు. ఇది బిహార్, యూపీల మధ్య సరిహద్దుమీదుగా ప్రవహిస్తూ అంతిమంగా గంగా నదిలో కలుస్తుంది.

# సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ రౌడీషీట్ లు, కేసులను ఎత్తివేయాలి.

## ఏజెన్సీలో పోలీస్ నిర్బంధాన్ని ఆపాలి. రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీల డిమాండ్

**ఏలూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 26. నంది పత్రిక** జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ రౌడీషీట్ లు, కేసులను ఎత్తివేయాలని, పోలీస్ నిర్బంధాన్ని ఆపాలని కోరుతూ వామపక్ష పార్టీలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్ డాంగే, ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, సిపిఐ (ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాలి రాజశేఖర్, ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజులు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం గత 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ గిరిజనుల తరపున 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనులకు అప్పగించాలని అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈ పోరాటాల ఫలితంగా కొన్ని వేల ఎకరాలు గిరిజనులు సాధించుకున్నారని తెలిపారు. గత 30 ఏళ్ళ నుండి కూడా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గిరిజనుల తరపున నిలబడిన సిపిఎం నాయకులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాల నుండి ఈ నిర్బంధం మరింత పెరిగి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అందుగుల ఫ్రాన్సిస్ పై రౌడీషీట్లు ఓపెన్ చేసి వేధిస్తున్నారని తెలిపారు. ఇటీవల 3 నెలల క్రితం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సిపిఎం బుట్టాయిగూడెం మండల కార్యదర్శి అయిన తెల్లం రామకృష్ణ, జీలుగుమిల్లి మండల నాయకులు తెల్లం దుర్గారావులపై రౌడీషీట్లు ఓపెన్ చేసి, 307 కేసులు పెట్టి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో, సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా, ఏజెన్సీ 1/70 చట్టాన్ని అమలు చేయించుకొనేందుకు గిరిజన తరపున పోరాటాలు చేస్తున్నారని, ఆ విధంగా పోరాటాలు చేసే వారిని ఈ ప్రభుత్వం నేరస్తులుగా చూడటం తగదన్నారు. సిపిఎం నాయకులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా, రౌడీషీట్లు ఓపెన్ చేసినా ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజల కోసం, గిరిజనుల కోసం చేసే ఉద్యమాలను ఆపాలేరని స్పష్టం చేశారు. రాష్ట్ర హోంమంత్రిగారి నియోజకవర్గం అనకాపల్లిలో గతంలో రైతు సంఘం, సిపిఎం నాయకులైన అప్పలరాజుపై పి.డి. యాక్టు పెట్టి బెదిరించాలని చూసిన ప్రజా ఉద్యమాల ముందు రాష్ట్ర ప్రభుత్వం తలవంచక తప్పలేదని, 2 నెలల తర్వాత అప్పలరాజుపై పెట్టిన పి.డి. యాక్టు ఉపసంహరించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై, ప్రజల తరపున పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి, రౌడీషీట్లు ఓపెన్ అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసులు, రెవెన్యూ అధికారులు, భూస్వాములు చేసిన తప్పుని సరిదిద్దుకోవాలని, సిపిఎం పార్టీ నాయకుల పై పెట్టిన రౌడీషీట్లును ఎత్తివేయాలని, అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. లేని పక్షంలో జిల్లాలోని వామపక్ష పార్టీలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయం పట్ల పోరాటాలు చేస్తోందని, గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై పెట్టే రౌడీషీట్లు గిరిజనుల తరపున, గిరిజనుల హక్కుల కోసం పోరాటాలు చేసే సిపిఎం నాయకుల పై పెట్టడం అప్రజాస్వామికమన్నారు. వామపక్ష పార్టీలుగా సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని, రౌడీషీట్లను ఎత్తివేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ విధమైన చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో చేసే ఉద్యమాలకు, పోరాటాలకు తామంతా మద్దతు తెలుపుతున్నట్లు, ఆ పోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ ఏజెన్సీలో పోలీసులు సిపిఎం నాయకుల పట్ల చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా రౌడీషీట్లు పెట్టి రాత్రి, పగలు తేడా లేకుండా ఫోన్లు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. గిరిజనుల తరపున తాము పోరాటాలు చేయడమే నేరమా అని ఆమె ప్రశ్నించారు. నిర్బంధాన్ని ప్రయోగించి బెధించాలని చూడటం అవివేకమన్నారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాల కోసం, గిరిజనుల హక్కుల కోసం ఎన్ని నిర్బంధాలకై భయపడమని, పోరాటాలకు వెనుకడుగు వేయమన్నారు.రౌండ్ టేబుల్ సమావేశంలో సెప్టెంబర్ 7వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు, రౌడీషీట్లు ఎత్తివేయాలని, నిర్బంధాన్ని ఆపాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షులు కె. సూర్యప్రసాద్, సిపిఎం ఏలూరు నగర కమిటీ సభ్యులు ఎం. ఇస్సాక్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, చేతివృత్తిదార్ల సంఘం జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేష తదితరులు పాల్గొన్నారు.



# నేపాల్‌లో వరద బీభత్సం..

## వెలుగులోకి ఒళ్లు గగుర్పొడిచే వీడియోలు..




**నేపాల్ ఇంటర్‌నెట్ డెస్క్: బ్యూరో చీఫ్ ఆగస్టు 26 నంది పత్రిక** నేపాల్‌లో వరదల విలయానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డాయిమోన్ హూ ఎక్స్ ఖాతాలో పోస్ట్ అయిన ఓ వీడియోలో భయానక దృశ్యాలు ఉన్నాయి. ఆ వీడియోలో.. పర్యాటకులు రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా వరద నీరు వారి వైపు దూసుకువచ్చింది. దీంతో భయపడిపోయిన పర్యాటకులు కొండ మీదకు పరుగులు తీయటం మొదలెట్టారు. అయితే, కొంతమంది పర్యాటకులు వరద నుంచి తప్పించుకోలేకపోయారు. వరద నీరు వారిని ముంచెత్తింది. పదుల సంఖ్యలో జనం నీటిలో కొట్టుకుపోయారు. కొంతమంది కొండ మీదకు సగం ఎక్కి ఆగిపోయారు. వరద నీరు తమ వరకు రాదని వారు భావించారు. ఊహించని విధంగా వరద నీటిలో వారు కూడా కొట్టుకుపోయారు. కొండపై వరకు ఎక్కిన వారు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. 2 నిమిషాల 7 సెకన్ల నిడివి కలిగిన ఆ వీడియోపై నెటిజన్లు స్పందిస్తూ.. 'ఈ వీడియో చూస్తుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది. గల్లంతయిన వారు ప్రాణాలతో ఉండాలని దేవుడ్ని కోరుకుంటున్నా'..'అయ్యో పాపం. నేపాల్‌కు ప్రపంచ దేశాలు అండగా నిలవాలి' అంటూ కామెంట్లు చేస్తున్నారు..





# కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం..!

పాలు కావాలంటే షాపుకెళ్లాల్సిన అవసరం లేదు.. పాల ప్యాకెట్ కొనాల్సిన పని అసలుకే లేదు.. ఇంట్లోనే స్వచ్ఛమైన పాలు. ఇదేదో పాతకాలపు కథ అనుకుంటే పొరపాటే. ఆధునిక కాలంలోనూ ఓ గ్రామం తమ పాత సంప్రదా యాన్ని కొనసాగిస్తోంది. అక్కడ పాలు వ్యాపారం కాదు. పంచుకునే ప్రేమ. ఆ ఊరిలో పశువులు పశువుల కొట్టంలోనే ఉండవు.. ఇళ్లలో కుటుంబ సభ్యుల్లా తిరుగుతాయి. వాటి పేడ, మూత్రం కూడా వృథా కాదు.. పంటలకు సేంద్రియ ఎరువుగా మారిపోతుంది. ఆ గ్రామం ఎక్కడు ందో తెలుసుకోవాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్ కు వెళ్లాల్సిందేఆదిలాబాద్ జిల్లా గ్రామీణ మండలం అల్లికోరి పంచాయతీలోని పొట్టంలొద్ది మారుమూల కుగ్రామం. సుమారు 50 కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నాయి. కానీ ఈ చిన్న గ్రామంలో ఏకంగా 250కి పైగా పశువులు, మేకలు ఉన్నాయి. వాటిని గ్రామస్థులు కేవలం జీవాలుగా మాత్రమే చూడరు. తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారు. ప్రతిరోజూ పశువులను మేతకు తీసుకెళ్లేందుకు గ్రామమ ంతా కలిసి ముగ్గురు కాపరులను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం పశు వులు మేతకు వెళ్లడం.. సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకో వడం అక్కడ నిత్యకృత్యం. పశు వుల పెంపకం విషయంలో గ్రామస్థులు తీసుకునే శ్రద్ధ చూస్తే.. నిజంగానే ఇది 'పశుసంపదను కంటికిరెప్పలా కాపాడుకునే ఊరు' అనిపించకమానదు ఇక్కడ పాలు అమ్మరు.. పంచుతారు ఈ గ్రామానికి అసలు ప్రత్యేకత ఇక్కడే మొదలవుతుంది. పశువుల నుంచి ఎంత పాలు వచ్చినా వాటిని పాల కేంద్రాలకు తీసుకెళ్లరు. మార్కెట్‌లో విక్రయించ చరు. పాల వ్యాపారం అనే మాటే ఈ గ్రామంలో కనిపించదు. ఒకరి ఇంట్లో పాలు ఎక్కువగా ఉంటే.. అవసరమైన వారికి ఇస్తారు. మరో ఇంట్లో పాలు ఎక్కువైతే ఇంకొకరికి పంచుతారు. ఇలా గ్రామంలోనే పాలు ఇచ్చిపుచ్చుకుంటారు. అందుకే గ్రామస్థుల మాటల్లో.. మా ఊర్లో పాలు అమ్మకం కాదు.. ఆప్యాయత అంటారుతాజా వార్తలు, ఎంటర్టైన్మెంట్, క్రికెట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, లైఫ్ స్టైల్, ఫోటోలు, బిజినెస్, వెబ్ స్టోరీస్, షార్ట్ వీడియోస్, జాతీయం, ట్రెండింగ్, హెల్త్, క్రైమ్, ఆధ్యాత్మికం, పాలిటిక్స్, ఉద్యోగాలు, జ్యోతిష్యం, టెక్నాలజీ, టాక్సిక్ వాతావరణం, వీడియోలు, అంతర్జాతీయం, వంట గ్యాస్, బంగారం, వెండి,ప్రభాస్, జూ. ఎన్టీఆర్, రామ్ చరణ్, చంద్రబాబు నాయుడు ,రేవంత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ ,కేసీఆర్, వై ఎస్ జగన్

**కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం!**

పాలు కావాలంటే షాపుకెళ్లాల్సిన అవసరం లేదు.. పాల ప్యాకెట్ కొనాల్సిన పని అసలుకే లేదు.. ఇంట్లోనే స్వచ్ఛమైన పాలు. ఇదేదో పాతకాలపు కథ అనుకుంటే పొరపాటే. ఆధునిక కాలంలోనూ ఓ గ్రామం తమ పాత సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. అక్కడ పాలు వ్యాపారం కాదు. పంచుకునే ప్రేమ. ఆ ఊరిలో పశువులు పశువుల కొట్టంలోనే ఉండవు.. ఇళ్లలో కుటుంబ సభ్యుల్లా తిరుగుతాయి. వాటి పేడ, మూత్రం కూడా వృథా కాదు.. పంటలకు సేంద్రియ ఎరువుగా మారిపోతుంది. ఆ గ్రామం ఎక్కడుందో తెలుసుకోవాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్ కు వెళ్లాల్సిందే

**కల్తీ కాలంలో కమ్మని పల్లె.. పుట్టినప్పటి నుంచి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనని ఏకైక గ్రామం!**

ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ మండలం అల్లికోరి పంచాయతీలోని పొట్టంలొద్ది మారుమూల కుగ్రామం. సుమారు 50 కుటుంబాలు ఈ గ్రామంలో నివసిస్తున్నాయి. కానీ ఈ చిన్న గ్రామంలో ఏకంగా 250కి పైగా పశువులు, మేకలు ఉన్నాయి. వాటిని గ్రామస్థులు కేవలం జీవాలుగా మాత్రమే చూడరు. తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారు. ప్రతిరోజూ పశువులను మేతకు తీసుకెళ్లేందుకు గ్రామమంతా కలిసి ముగ్గురు కాపరులను ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం పశు వులు మేతకు వెళ్లడం.. సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకోవడం అక్కడ నిత్యకృత్యం. పశు వుల పెంపకం విషయంలో గ్రామస్థులు తీసుకునే శ్రద్ధ చూస్తే.. నిజంగానే ఇది 'పశుసంపదను కంటికిరెప్పలా కాపాడుకునే ఊరు' అనిపించకమానదు ఇక్కడ పాలు అమ్మరు.. పంచుతారు ఈ గ్రామానికి అసలు ప్రత్యేకత ఇక్కడే మొదలవుతుంది. పశువుల నుంచి ఎంత పాలు వచ్చినా వాటిని పాల కేంద్రాలకు తీసుకెళ్లరు. మార్కెట్‌లో విక్రయించరు. పాల వ్యాపారం అనే మాటే ఈ గ్రామంలో కనిపించదు. ఒకరి ఇంట్లో పాలు ఎక్కువగా ఉంటే.. అవసరమైన వారికి ఇస్తారు. మరో ఇంట్లో పాలు ఎక్కువైతే ఇంకొకరికి పంచుతారు. ఇలా గ్రామంలోనే పాలు ఇచ్చిపుచ్చుకుంటారు. అందుకే గ్రామస్థుల మాటల్లో..

మా ఊర్లో పాలు అమ్మకం కాదు.. ఆప్యాయత అంటారు. ఊరు పుట్టినప్పటి నుండి ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనలేదట ప్రస్తుతం పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఇంటికీ పాల ప్యాకెట్లు చేరుతున్నాయి. అత్యవసర సమయంలో ఆ ప్యాకెట్లే దిక్కవుతున్నాయి. కానీ పొట్టంలొద్ది గ్రామంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. "ఇప్పటివరకు ఒక్క పాల ప్యాకెట్ కూడా కొనుక్కోలేదు" అని గ్రామస్థులు చెబుతున్నారు. ఎందుకంటే వారికి కావాల్సిన పాలు వారి ఇళ్లలోనే ఉన్నాయి. అవి ఎక్కడి నుంచి వచ్చాయో తెలుసు.. ఎలా పెంచిన పశువులవో తెలుసు.. కల్తీ భయం లేదు. పేడ కూడా విలువైనదే ఈ గ్రామస్థుల జీవన విధానంలో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. పశువుల పేడ, మూత్రాన్ని వృథాగా పారబోసరు. వాటితో సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని వ్యవసాయంలో ఉపయోగిస్తున్నారు. దీంతో రసాయన ఎరువుల వినియోగం కూడా చాలా తక్కువగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అంటే.. పశువుల నుంచి పాలు మాత్రమే కాదు.. పంటలకు ఎరువు కూడా. కల్తీ పాల కాలంలో.. స్వచ్ఛతకు చిరునామా ప్రస్తుతం పాలలో కల్తీపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నీరు, పిండి పదార్థాలు, డిటర్జెంట్లు, యూరియా వంటి పదార్థాలతో పాలను కల్తీ చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కానీ పొట్టంలొద్ది గ్రామస్థులకు ఆ భయం లేదు. ఎందుకంటే వారి పాలు.. వారి పశువుల నుంచే వస్తాయి. పాల ప్యాకెట్‌పై ఏ కంపెనీ పేరు ఉందో వారికి తెలియకపోయినా.. ఆ పాలు ఇచ్చిన ఆవు లేదా గేదె ఎవరిదో మాత్రం తెలుసు. అందుకే ఈ గ్రామం నేటి కాలంలోనూ స్వచ్ఛమైన జీవన విధానానికి ఓ చిన్న ఉదాహరణగా నిలుస్తోంది. ప్యాకెట్ పాల యుగంలో.. పంచుకునే పాల సంస్కృతి ఒకవైపు పాలు కొనుక్కునే ప్రపంచం.. మరోవైపు పాలు పంచుకునే ఈ పల్లె. ఒకవైపు పశువులను కేవలం ఆదాయ వనరుగా చూసే విధానం.. మరోవైపు వాటిని కుటుంబ సభ్యులుగా భావించే మనస్తత్వం. పశువులను ప్రేమిస్తే అవి పాలు ఇస్తాయి.



# సీసీ కెమెరాల ఆధారంగా పోగొట్టుకున్న బ్యాగును గుర్తించి బాధితురాలికి అప్పగించిన నాయుడుపేట పోలీసులు.

- సీసీ కెమెరాల ఆధారంగా పోగొట్టుకున్న బ్యాగును ఛేదించిన నాయుడుపేట పోలీసులు.
- సుమారు 4 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.1,000 నగదు, సెల్‌ఫోన్‌తో బ్యాగు సురక్షితంగా స్వాధీనం.
- నెల్లూరు వరకు బస్సును ట్రాక్ చేసి బ్యాగును గుర్తించిన క్రైమ్ పార్టీ సిబ్బంది.
- పోలీసుల సమర్థవంతమైన సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగష్టు 26 నంది పత్రిక:**ఈరోజు అనగా 26.08.2026న మధ్యాహ్నం 01:00 గంటల సమయంలో నాయుడుపేట బస్టాండ్‌లో గువ్వల దేవి అనే మహిళ తన బ్యాగును అక్కడ మర్చిపోయి బస్సులో ప్రయాణిస్తూ వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత బ్యాగును బస్టాండ్‌లో మర్చిపోయిన విషయం గుర్తించిన ఆమె వెంటనే నాయుడుపేట పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమై బస్టాండ్‌లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు. ఫుటేజ్ ఆధారంగా మహిళ ప్రయాణించిన బస్సు నెల్లూరు వైపు వెళ్తున్నట్లు గుర్తించి, వెంటనే నెల్లూరులోని క్రైమ్ పార్టీ సిబ్బందిని అప్రమత్తం చేశారు.క్రైమ్ పార్టీ సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టి సదరు బస్సులో ప్రయాణిస్తున్న దాసూరు మిత్తమ్మ, చుచ్చు జ్యోతి అనే ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరు పొదలకూరు మండలం తోడేరు గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. వారి వద్ద ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించగా, అందులో గాజులు, నెక్లెస్, చెవి కమ్మలు కలిపి సుమారు నాలుగు సవర్ల బంగారు ఆభరణాలు, రూ. 1,000 నగదు, ఒక సెల్‌ఫోన్‌తో పాటు ఇతర వస్తువులు ఉన్నట్లు గుర్తించారు.అనంతరం స్వాధీనం చేసుకున్న బ్యాగును అందులోని విలువైన వస్తువులతో సహా నాయుడుపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, బ్యాగును పోగొట్టుకున్న గువ్వల దేవికి సురక్షితంగా అప్పగించారు. తన విలువైన వస్తువులను తిరిగి అందించిన పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తక్షణమే స్పందించి, సీసీ కెమెరాల ఫుటేజ్‌ను సమర్థవంతంగా వినియోగించి, బస్సు కదలికలను గుర్తించి, నెల్లూరు క్రైమ్ పార్టీ సిబ్బందితో సమన్వయం చేసుకుని బ్యాగును సురక్షితంగా స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించిన ఎస్ఐ ఎం. శివశంకరరావు, హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్, చిరంజీవి,పోలయ్యలను జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు, అభినందించారు. ప్రజలకు సంబంధించిన విలువైన వస్తువులు పోగొట్టుకున్న సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వాటిని గుర్తించి బాధితులకు అందజేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక
గురువారం 27 - 08 -2026

# ఆదివాసీ హక్కులను అణిచివేస్తే తిరుగుబాటు తప్పదు వట్టం ఉపేందర్



ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను అణిచివేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జాతీయ అధ్యక్షుడు వట్టం ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం కొత్తగూడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన అంగన్వాడీ పోస్టుల నోటిఫికేషన్‌లో ఏజెన్సీ చట్టాలను పరిగణనలోకి తీసుకోకుండా గిరిజనేతరులతో పాటు ఎస్సీ, బీసీ, ఓబీసీలకు అవకాశాలు కల్పించడం అన్యాయమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, పేసా చట్టం--1996 అమల్లో ఉన్నప్పటికీ గిరిజనేతరులకు ఏ ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వలస వచ్చిన గిరిజనేతరుల కారణంగా స్థానిక ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులకు విఘాతం కలుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలిసినా అంగన్వాడీ పోస్టులను జనాభా ప్రాతిపదికన భర్తీ చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అంగన్వాడీ పోస్టుల నోటిఫికేషన్‌ను రద్దు చేసి, ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లోని పోస్టులను స్థానిక ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివాసీలు తమ హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు సువర్ణపాక వెంకట రత్నం, ఈసం నాగేశ్వర్ రావు, పూనెం సందీప్ కుమార్,
ఈసం శ్యామ్ రావు, సువర్ణపాక బాబీ, ఆదివాసీ దొర పటేళ్ల సంఘం ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు బీరబోయిన సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు ముడిగ రాంచందర్, వాసం నర్సయ్య, ఈసం సమ్మయ్య, పెనక సాగర్, బుర్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ గౌస్ పల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ముంజల కుమారస్వామి



జేడి మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ముంజల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐతే జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు బుధవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. కాగా జిల్లా నాయకులు మేకల ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో కార్యకర్తల సమక్షంలో ముంజల కుమారస్వామిని గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మేకల ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామ పార్టీ అధ్యక్ష పదవి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. పదవితో పాటు గ్రామంలోని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. దీంతో నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్షుడు ముంజల కుమారస్వామి మాట్లాడుతూ పార్టీకి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేస్తానని అన్నారు. అలాగే తనపై నమ్మకంతో గ్రామ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ ఉపసర్పంచ్ చింతల రఘు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఔషధ మూలికలపై అవగాహన




అడవి ఆహార పదార్థాలు, ఔషధ మూలికలపై స్థానికంగా ఉన్న సాంప్రదాయ జ్ఞానాన్ని సేకరించి డాక్యుమెంటేషన్ చేయాల్సిన అవసరం ఉందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధిలోని పెంకవాగు గ్రామ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎఫ్‌బీవో అశ్విని, ఎఫ్ఎస్ఓ చంద్రమోహన్, సర్పంచ్ చందా శిరీష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ అడవి ఆహార పదార్థాలు, ఔషధ మూలికలు గ్రామీణ, గిరిజన సమాజాల జీవన విధానంలో ఎంతో ప్రాధాన్యం కలిగి ఉన్నాయన్నారు. అలాగే తరతరాలుగా అడవుల్లో లభించే ఆకులు, కాయలు, పండ్లు, వేర్లు, గింజలు తదితర సహజ వనరులను ఆహారంగా వినియోగిస్తున్నారని తెలిపారు. కాగా స్థానికంగా లభించే ఔషధ మొక్కల గుర్తింపు, సేకరణ, వినియోగంపై ప్రజల్లో విలువైన సాంప్రదాయ జ్ఞానం ఉందన్నారు. ఐతే స్థానిక ప్రజల్లో ఉన్న ఈ సంప్రదాయ పరిజ్ఞానాన్ని సేకరించి పద్ధతిగా నమోదు చేయడం డాక్యుమెంటేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడంతో పాటు జీవవైవిధ్యం, స్థానిక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఇది దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి.హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ జి.కామేష్, యానిమేటర్లు ప్రశాంత్, నరేష్, ఉషా, ఇందిర, పద్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బయ్యారంలో వింత మర్రి చెట్టుకు మర్రికల్లు







అందరికీ తెలిసిన తాటికల్లు,ఈతకల్లు చూశాం కానీ బయ్యారంలో వింత సంఘటన చోటుచేసుకుంది. మర్రిచెట్టుకు మరికల్లు గీస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది.దీనిని కొంతమంది సోషల్ మీడియాలో బాగా వైరల్ చేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే.. బయ్యారం మండల కేంద్రంలోని కుప్పలబండ సమీపంలోని చినాలకుంట చెరువు వద్ద మర్రి చెట్టు వేరు నుండి కల్లు రావడం చూసిన కల్లు గీత కార్మికుడు నాలుగైదు రోజుల నుండి దానిని పరిశీలించగా ప్రధాన వేరు నుండి మర్రి కళ్ళు రావడాన్ని చూసి ఆశ్చర్యానికి లోనై మర్రి వేరుకు గీత కత్తితో గీతలు పెట్టి కల్లు లొట్టిని కట్టారు.లొట్టిలో కల్లు పడటం చూసి పలువురు మర్రి కల్లు తాగేందుకు క్యూలు కడుతున్నారు.ఈ వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ కావడంతో పలువురు ఆ చెట్టును చూడటానికి వెళుతున్నారు.దీనిపై గీత కార్మికుడు ఆకుల శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మర్రిచెట్టు పక్కనే గుండు వెంకన్న వ్యవసాయ బావి పాడుబడి పూడికతో ఉండడంతో ఎల్నినో ప్రభావంతో వ్యవసాయ పొలానికి నీరు సరిపోకపోవడంతో తన బావిని మూడు రోజుల క్రితం ప్రోక్లేన్ మిషన్ సహాయంతో పూడిక తీశారు. పూడిక తీస్తున్న సందర్భంలో పక్కనే ఉన్న మర్రిచెట్టు పెద్ద వేరు తెగి పోవడం వల్ల వేరు నుంచి మూడు,నాలుగు రోజులుగా మర్రికల్లు జాలు వారడం చూశానని గీత కార్మికుడు తెలిపాడు.మర్రికల్లును తీసి విక్రయిస్తున్నట్లు గీత కార్మికుడు తెలిపాడు.మర్రి కల్లు శరీరంలోని వేడిని తగ్గించి,చలువ చేస్తుందని తెలిపారు.

# విద్యార్థులకు టెక్నాలజీతో కూడిన విద్యను అందిస్తాం




ప్రతి విద్యార్థికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలని ట్రస్మా ములుగు జిల్లా అధ్యక్షులు పోశాల వీరమల్లు అన్నారు. బుధవారం జిల్లాలోని స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో తెలంగాణ రిగగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చైల్డ్ సెంట్రిక్ ఎడ్యుకేషన్, జాతీయ విద్యా విధానం టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఐతే విద్యార్థుల్లో శాస్త్రీయ, గణితపరమైన ఆలోచన శక్తిని పెంపొందించేందుకు సైన్స్ మరియు మ్యాథమెటిక్స్, ఒలంపియాడ్ నిర్వహించాలని పేర్కొన్నారు. కాగా విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి గేమ్స్ పోటీలను నిర్వహించేందుకు ట్రస్మ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రస్మా పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, సలహాదారులు రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు రమేష్, ప్రసాద్, సతీష్, ధర్మరాజు, కుమార్, సీనియర్స్ రాజు, వెంకన్న, రామారావు, కరస్పాండెంట్లు వందన, సంతోష్, రామకృష్ణ, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యావేత్తలు,పాల్గొన్నారు.

## ప్రవక్త మహమ్మద్ బోధనలు మార్గదర్శకం



ప్రవక్త మహమ్మద్ బోధనలు మానవాళికి మార్గదర్శకమని ముస్లిం మత పెద్ద షేక్ యూసుఫ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని బేతోలు గ్రామంలో హజ్రత్ మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) 1448వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈద్-ఏ-మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి, మిఠాయిలు, పాయసం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ చూపిన మార్గం శాంతి, ప్రేమ, సమానత్వం, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిస్తే ప్రపంచం శాంతిమయంగా మారుతుందని తెలిపారు. మత సామరస్యం, పరస్పర గౌరవంతో గ్రామం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అవసరమైన వారికి సహాయం చేయడమే ప్రవక్త చూపిన సత్యమార్గమని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్ద షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ జన్మించి సుమారు 1500 ఏళ్లు గడిచినా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆయనను అభిమానిస్తున్నారని అన్నారు. ప్రపంచ శాంతి, మానవాళి సంక్షేమం కోసం ప్రవక్త చూపిన ప్రేమ, శాంతి, ధర్మ మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆయన బోధనలను దైనందిన జీవితంలో ఆచరిస్తూ అందరితో ప్రేమగా మెలిగి ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫకీర్, షేక్ యాకూబ్, షేక్ బాబా, మహమ్మద్ యూసుఫ్, షేక్ పాషా, మహమ్మద్ ఇర్ఫాన్, షేక్ ఫయాజ్, షేక్ జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు కుట్టు మిషన్ల దరఖాస్తుల ఆహ్వానం

వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కుట్టు మిషన్లను అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబర్ 13 చివరి తేదీ అని, గడువు ముగిసిన అనంతరం వచ్చిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అంతేకాక అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పొందాలని బి. రామ్మోహన్ కోరారు.

## బీసీ మహిళలకు కుట్టు మిషన్ల దరఖాస్తుల ఆహ్వానం

-వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాంమోహన్

వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కుట్టు మిషన్లను అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన బీసీ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు సెప్టెంబర్ 13 చివరి తేదీ అని, గడువు ముగిసిన అనంతరం వచ్చిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. అంతేకాక అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కుట్టు మిషన్ ద్వారా స్వయం ఉపాధి పొందాలని బి. రామ్మోహన్ కోరారు.

## బయ్యారంలో 108 అంబులెన్స్ ల ఆకస్మిక తనిఖీ



బయ్యారం మండలానికి చెందిన రెండు 108 అంబులెన్సు లను ఆడిటర్లు వెంకటేశ్వర్లు,ఫకీర్ దాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 108 అంబులెన్సు అత్యవసర సేవల పనితీరును ఆంబులెన్స్ లో అందుబాటులో ఉన్న మెడిసిన్స్,పరికరాలు పనితీరును అడిగి తెలుసుకున్నారు.అలాగే వాహనాల మెంటేనేన్స్ అంబులెన్స్ నిర్వహణకు సంబంధించిన వివరాలను పైలెట్లను,ఈఎంటిని అడిగి తెలుసుకున్నారు.ఈఎంటి లకు అత్యవసర పరిస్థితులలో మరింత సమర్ధంగా సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలో ఆడిటర్ తో పాటు మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తినీ మహేష్,పైలెట్ ఉపేందర్,రాంబాబు,ఈఎంటిలు సాయి,చందు,నవీన్ పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



బాలాజీ నగర్ గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం తీజ్ పండుగను ఉద్దేశించి కుల పెద్ద మనిషి భూక్య స్వామి నాయక్ మాట్లాడుతూ బుధవారం 8వ రోజు తీజ్ పండగ ఉత్సవాల్లో గ్రామ పెద్ద మనుషులు, స్త్రీలు, పెళ్లి కాని అమ్మాయిలు పాల్గొన్నాలన్నారు. అలాగే బంజారా తీజ్ పండుగ అనేది గిరిజన సంస్కృతికి ప్రకృతి ఆరాధనకు ప్రతికగా నిర్వహించే అత్యంత పవిత్రమైన తొమ్మిది రోజుల వేడుక ఇందులో భాగంగా తీజ్ అంటే గోధుమ మొలకలు అని అర్థం ఈ పండగలో పెళ్ళికాని యువతులు ప్రత్యేకంగా పుట్ట మట్టిలో గోధుమలను విత్తి తొమ్మిది రోజుల పాటు రోజూ పూజించాలన్నారు. ఐతే ఈ పండగను వర్షాకాలంలో శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, తండాలలో పెళ్లి కానీ యువతులే ప్రధానంగా ఈ తీజ్ బాధ్యతలను భుజానే ఎత్తుకొని ఉపవాసాలు ఉంటూ ఆటపాటలతో సందడి చేయాలన్నారు. అలాగే తొమ్మిదో రోజున మొలకెత్తిన బుట్టలను తండా పెద్దలకు ఆశీర్వాదంగా ఇచ్చి ఆ తర్వాత భక్తి భావంతో నీటిలో నిమజ్జనం చేయలన్నారు. అంతేకాక చివరి రోజున కుల పెద్దమనిషులు, గ్రామ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సందడితో నిమజ్జనంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లావణ్య, గణేష్ లాల్, మండల అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ లకావత్ నరసింహ నాయక్, గ్రామ పెద్దలు యువతులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో ఘనంగా మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలు




టేక్మాల్: మండల కేంద్రంలో మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ముస్లిం మైనారిటీలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు ప్రవక్త మహమ్మద్ ప్రవచించిన శాంతి, సోదరభావం, మానవత్వం వంటి సందేశాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, మత పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పలు ఏర్పాట్లు చేశారు. మత సామరస్యాన్ని కాపాడుతూ మీలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించారు.

# మల్బరీ సాగు రైతులకు ఆదాయం



పంట మార్పిడి పద్ధతిలో మల్బరీ సాగు చేపడితే రైతులు ఎకరానికి ఏడాదికి రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. మల్బరీ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టిన 'మేరా రేషమ్--మేరా అభిమాన్ 2.0' కార్యక్రమంలో భాగంగా బుధవారం డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్ జి. అనసూయ, కర్ణాటకలోని మైసూర్ కేంద్ర సిల్క్ బోర్డు శాస్త్రవేత్త జె. శ్రీకాంత్ నాయక్ స్థానిక రైతు నందిగామ రామిరెడ్డి మల్బరీ తోటను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించి మల్బరీ సాగు విధానాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా మల్బరీని పంట మార్పిడి విధానంలో సాగు చేస్తే రైతులకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ఒకసారి మొక్కలు నాటితే ఏడాదికి ఐదు నుంచి ఆరు పంటలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మల్బరీ సాగుకు పురుగుమందుల అవసరం లేకపోవడంతో పాటు రసాయన ఎరువుల వినియోగం కూడా చాలా తక్కువగా ఉంటుందని, కోతులు, దొంగల బెడద లేకపోవడం ఈ పంటకు మరో ప్రయోజనమన్నారు. ప్రతి గ్రామంలో క్లస్టర్ స్థాయిలో కనీసం 50 ఎకరాల్లో మల్బరీ సాగును విస్తరించేలా ప్రణాళికలు



రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న వేరుకుళ్లు తదితర సమస్యలకు శాస్త్రీయంగా తీసుకోవాల్సిన నివారణ చర్యలను సిల్క్ బోర్డు శాస్త్రవేత్త శ్రీకాంత్ నాయక్ వివరించారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు, ఆధునిక సాంకేతికతను పాటిస్తే తక్కువ శ్రమతో స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. మల్బరీ సాగు ద్వారా గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారి కె. సురేష్, స్థానిక రైతులు, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ రేషన్ కార్డులు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు బియ్యం పంపిణీలో ఇబ్బందులు తొలగిపోతాయని నల్లబెల్లి పీఏసీఎస్ ఛైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నల్లబెల్లి మండలంలోని లేంకాలపల్లి, నల్లబెల్లి, గోవిందాపురం, కన్నారావు పేట, బుచ్చిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో లబ్ధిదార ులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు సులభంగా సేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గతంలో వేలిముద్రలు పడక, ఓటీపీలు రాక పేద ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు ఈ కార్డులతో శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.



అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు, ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు చార్ల శివారెడ్డి, జిల్లా మునేందర్, బత్తిని మల్లయ్య, కొండాయిలపల్లె సర్పంచ్ ఎరుకలి స్వప్న నరేష్, బుచ్చిరెడ్డిపల్లె సర్పంచ్ భూక్య భద్రమ్మ బౌసింగ్, మండల ఆర్ఐ కృష్ణస్వామి, నర్సంపేట బ్లాక్



కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధూరి తిరుపతిరావు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గద్దల సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య, కొనకటి ప్రతాప్, ఎస్కే మైనుద్దీన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట కథలతో పొట్ట పోసుకుంటున్న పిట్టల దొర

కాలంతో పాటు అంతరించిపోతున్న గ్రామీణ కళారూపాల్లో పిట్టల దొర వేషం ఒకటి. ఖమ్మం జిల్లా సత్యనారాయణపురం గ్రామానికి చెందిన నాగరాజు తాతముత్తాతల నుంచి వచ్చిన ఈ వారసత్వ కళను కొనసాగిస్తూ, ఊరూరా తిరిగి పిట్ట కథలతో ప్రజలను అలరిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు.దొరలకే దొర.. పిట్టల దొర! ఉన్నది లేనిది ఉన్నట్టుగా చెబుతూ.. ఊరూరా తిరుగుతూ పిట్ట కథలతో ప్రజలను అలరించే కళాకారుడు. వినే వారు దొరికితే చాలు.. గంటల తరబడి ఊరి చరిత్రలు, పాత జ్ఞాపకాలు, సామాజిక అంశాలను తనదైన శైలిలో కథలుగా అల్లేస్తాడు. అతడే పిట్టల దొర. కాలగర్భంలో కలిసిపోతున్న ఎన్నో గ్రామీణ కళారూపాల్లో పిట్టల దొర వేషధారణ కూడా ఒకటి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ పొందిన ఈ కళ ఇప్పుడు అరుదుగా కనిపిస్తోంది. అయినప్పటికీ, తాతముత్తాతల నుంచి వచ్చిన ఆ వారసత్వ కళను నమ్ముకుని ఇప్పటికీ ప్రజలను నవ్విస్తూ, ఆలోచింపజేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి ఉన్నాడు. అతడే వెరైటీ పిట్టల దొర నాగరాజు. ఎవరు ఈ పిట్టల దొర.. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన నాగరాజు అంటే అక్కడి ప్రజలకు సుపరిచితుడు. అయితే అతడిని నాగరాజు అని కంటే.. పిట్టల దొర నాగరాజు అని పిలిస్తేనే వెంటనే గుర్తుపడతారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన ఈ కళను వృత్తిగా స్వీకరించిన నాగరాజు.. ప్రత్యేకమైన వేషధారణతో ఊరూరా తిరుగుతూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఊరి చరిత్రలను కథలుగా చెబుతూ, పిట్ట కథలతో నవ్వులు పూయిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు. కథ చెప్పడం, సందర్భానుసారంగా మాటలు కలపడం, సమాజంలోని పరిస్థితులను తనదైన హాస్యంతో



చూపించడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. తండ్రి నుంచి నేర్చుకున్న కళ చిన్నప్పటి నుంచే తండ్రి వృత్తిని చూస్తూ పెరిగిన నాగరాజు.. ఆ కళనే తన జీవనాధారంగా మార్చుకున్నాడు. తండ్రి నుంచి నేర్చుకున్న పిట్టల దొర కళను దైవంగా భావించి, అదే మార్గంలో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. పూర్వకాల పద్ధతులు, సంప్రదాయాలు, గ్రామీణ జీవనం.. నేటి సమాజంలో జరుగుతున్న మార్పులను కలిపి పిట్ట కథల రూపంలో చెబుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నాడు. తన మాటల్లో హాస్యం ఉంటుంది.. సందేశం ఉంటుంది.. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ప్రయత్నం కూడా ఉంటుంది. అందుకే చూసిన వారు, విన్నవారు శభాష్ పిట్టల దొర అంటూ నాగరాజును అభినందిస్తుంటారు పిట్టల దొరే జీవనాధారం నాగరాజుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. తన తండ్రి నుంచి వారసత్వంగా నేర్చుకున్న ఈ కళనే వృత్తిగా స్వీకరించి, పిట్టల దొర అవతారంతోనే తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని నాగరాజు ఆనందంగా చెబుతున్నాడు. కాలం మారుతున్న కొద్దీ అనేక గ్రామీణ కళలు అంతరించిపోతున్నాయి. కొత్తతరం ఆధునిక వినోదాల వైపు అడుగులు వేస్తున్న ఈ రోజుల్లోనూ.. పాతకాలపు సంప్రదాయాలు, కట్టుబాట్లు, గ్రామీణ సంస్కృతిని ప్రజలకు గుర్తు చేస్తూ నాగరాజు తన కళను కొనసాగిస్తున్నాడు. ప్రత్యేకమైన వేషధారణతో ఊరూరా తిరుగుతూ.. ఉన్నది లేనిది ఉన్నట్టుగా చెబుతూ.. పిట్ట కథలతో నలుగురిని నవ్విస్తూ.. తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఈ పిట్టల దొర. ఏది ఏమైనా.. ఈ ఆధునిక కాలంలో కూడా పాతకాలపు గ్రామీణ కళను సజీవంగా ఉంచుతూ, పిట్టల దొర వేషంలో ఊరూరా తిరిగి ప్రజలను అలరించడం నిజంగా విశేషమే

## మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా మాజీ ఎంపీపీ కూనారపు రేణుక



బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కూనారపు రేణుక దేవి నియమితులయ్యారు ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరి ంచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞ తలని నాపై నమ్మకంతో పార్టీ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి కి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డికి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారత్ కి మరియు ఓదెల మండల బిజెపి నాయకులకు కార్యకర్తలు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్తకు వెన్నంటి ఉండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం కోసం నా సాయి శక్తుల కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు తప్పకుండా పార్టీ నమ్మకానికి రుణపడి ఉంటూ పార్టీ ఎలాంటి పిలుపు ఇచ్చిన దానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

## జాతీయ కబడ్డీ రెఫరీ పరీక్షలో హరికృష్ణ,రాజేందర్ రెడ్డి సత్తా





నేషనల్ కబడ్డీ రెఫరీ టెస్ట్‌లో అర్హత సాధించిన ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల పిడి హరికృష్ణ పోత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పిడి కొత్తిరెడ్డి రాజేందర్ రెడ్డి కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కబడ్డీ రెఫరీ టెస్ట్‌లో అర్హత సాధించడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని హరికృష్ణ రాజేందర్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం తనకు మరింత బాధ్యతను, కబడ్డీ క్రీడకు సేవ చేయాలనే ఉత్సాహాన్ని పెంచిందన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈరోజు కరీంనగర్ జిల్లాలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీమన్నారాయణ స్వయంభు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీ నరసింహ స్వామి వారి యొక్క 22వ అధ్యయన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు 26 ఆగస్టు 2026 బుధవారం రోజున శ్రీ శ్రీ శ్రీ తాపల లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో మంచి ముత్యాల తలంబ్రాలతో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగర్ విష్ణువర్ధన స్వామి నేతృత్వంలో స్వ యంబు శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగినది ఇట్టి కార్యక్రమం కు భక్తులు స్వామివారి కృపకు పాత్రులు అయినారు స్వామి వారి కళ్యాణం అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం జరిగింది ఇందులో శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ కమిటీ వారందరూ పాల్గొని ఉన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్

**-కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన దేవులపల్లి యాదగిరి**

**-కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా**

ఇటీవల మృతి చెందిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన పలువురు కుటుంబాలను నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి బుధవారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన భోజనకారి నాగరాజు, దండు నర్సింహులు, బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందిన అరసం సత్తయ్య, నిద్రలోనే మృతి చెందిన రాగిరు నరేందర్ కుటుంబాలను ఆయన



పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల పరిస్థితులను అడిగి తెలుసుకున్న దేవులపల్లి యాదగిరి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యంతో ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున అన్ని విధాలా



అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి మాజీ సర్పంచి చేర్యాల బాలయ్య, గౌరబోయిన సంపత్ కుమార్, రాగుల కనకయ్య, ఐలేని యాదగిరిగౌడ్, కందికట్ల రాజు, దేవులపల్లి ప్రసాద్, ఎండీ అజాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

పొతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సామాజిక సేవా కార్యకర్త లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ సితాలే రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన వంతుగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మన్ మాట్లాడుతూ..... పోతంగల్ మండలంలోని నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు కోసం కృషి చేసిన యువ నాయకుడు సామాజిక సేవ కార్యకర్త డాక్టర్ సీతాలే రమేష్ అని కొనియాడారు.అతని జన్మదిన పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని అల్పాహారాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కోటగిరి ఉమ్మడి మండలాలలో ఆయన ఎన్నో చేపట్టారని కొనియాడారు. గ్రామాలలో పేద కుటుంబాలకు



రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ కుటుంబాలకు అంత్యక్రియల కొరకు ఆయన స్నేహితుల చేత, ఆయన వంతుగా ఆర్థిక సాయం అందజేశారని గుర్తు చేశారు. ఆయన జన్మదిన సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం అల్పాహారం ఏర్పాటు చేయడం పట్ల చాలా ఆనంద వ్యక్తం చేస్తున్నామన్నారు.

అనంతరం పారిశుద్ధ్య కార్మికులు ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు.ఆయన వారి కుటుంబ సభ్యులు



ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టాలని దీవించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు విశ్రాంతి ఉపాధ్యాయులు నాగయ్య లక్ష్మణ్ గంగాధర్,గ్రామ పెద్దలు బండారి హన్మాండ్లు సేట్ సంతోష్ పటేల్ పంచ రెడ్డి అనిల్ సత్యనారాయణ శ్రావణ్ పారిశుధ్య కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



15 కోట్లతో ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. ఆలయంలో 22 వసతి గృహాల నిర్మాణానికి .మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో జరిగే అభివృద్ధి పనులను బుధవారం రోజున దేవాదాయ శాఖ స్థపతి తో కలిసి పరిశీలించిన తదుపరి దాతల సహకారంతో నూతనంగా నిర్మాణాలకు తలపెట్టిన భక్తుల 22 వసతి గృహాల సముదాయానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆలయానికి వచ్చిన ప్రభుత్వ విప్.కు. ఆలయ అధికారులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించి అనంతరం ఆలయ అధికారులు విప్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించి పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.1.30 కోట్లతో రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులను చేపట్టినట్టు మరియు రూ.15 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఇందుకోసం స్థపతితో కలిసి ఆలయ ఆవరణలో పరిశీలించినట్లు తెలిపారు. ఆలయానికి కొత్తగా రాజాగోపురాలు, రాతి శిల్పాలతో ప్రకారం నిర్మించి సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పర్యాటక శాఖ నుండి మరో 8 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు కానున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఏవో బి సదయ్య, నాయకులు ఆకుల మహేందర్. మూల ప్రేమ్ సాగర్ రెడ్డి గోపు నారాయణరెడ్డి. సర్పంచులు. సతీష్ కనకిరెడ్డి గంగిశెట్టి ప్రభాకర్ తంగేళ్ల నరసింహారెడ్డి గుగులోతు నిమ్మ. తోపాటు వివిధ కమిటీ.సభ్యులు, స్థానిక పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌పై నిర్వహించే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం27న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలోని వివరాలను ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ సభల్లో చదివి వినిపిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర



అధికారులు పాల్గొని నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు, పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని, అందువల్ల 27న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విజ్ఞప్తి చేశారు.

# జూనియర్ ఆట్యాపాట్యా క్రీడాకారుల జిల్లా స్థాయి ఎంపికలు

కరీంనగర్ జిల్లా ఆట్యాపాట్యా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలు వురు బాలబాలికలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలి కలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అందరి సహకారంతో జూనియర్ ఆట్యాపాట్యా ఎంపికల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన



క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపికలకు జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి పలువురు బాలబాలికలు ఉత్సాహంగా హాజరయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 29, 30 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ గారు హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా ఆట్యాపాట్యా అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి గారు, కార్యదర్శి అశోక్ గారు, వ్యాయామ ఉపాధ్యాయులు అఫ్సా , అంజయ్య రాజు శంకరయ్య తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. అందరి సహకారంతో జూనియర్ ఆట్యాపాట్యా ఎంపికల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల్సిందే

**-అఖిల భారత యువజన సమాఖ్య గార్ల మండల మహాసభలో సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి జలగం ప్రవీణ్ డిమాండ్**





అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తొర్రూర్ మండల మహాసభ పాలకుర్తి పాలకుర్తి లయన్స్ భవనంలో బూర్గు వీరేశం అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన అఖిలభారత యువజన సమాఖ్య సిపిఐ తొరూరు మండల కార్యదర్శి బందు మహేందర్, జిల్లా ప్రధాన కార్య దర్శి జలగం ప్రవీణ్ మాట్లాడుతూ మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడని విభజన హామీ చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు నాణ్యత లేదని దాత వేస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే మహబూబాబాద్ జిల్లా ప్రజలకు సుమారు 20వేల మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్ర హక్కులను ఢిల్లీలో అడగడంలో పూర్తిగా విఫలమ య్యారని రానున్న కాలంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కోసం ఉధృతం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఉద్యమం చేస్తామన్నారు ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 27న అఖిలభారత యువజన సమైక్య జిల్లా మహాసభ మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతుందని ఈ మహాసభకు గార్ల మండలం నుంచి యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తొర్రూర్ మండల ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా బూర్గు వీరేష్ ,పెరబోయిన క్రాంతికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..మొత్తం 9 మందితో కమిటీ వేయడం జరిగింది..
ఈ కార్యక్ర`మంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం శివప్రసాద్, పత్తి శివ, ఎడెల్లి మురళి, లోకేష్, బానోత్ రమేష్ ఉదయ్,రాంబాబు, వేణు, శ్రీకాంత్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# రక్షాబంధనం ఆగస్టు 28నే.. శుభ సమయాలు ఇవే

దమ్మపేట: రక్షాబంధనం ఏ రోజు, ఏ సమయంలో నిర్వహించాలనే విషయంలో భక్తుల్లో నెలకొన్న సందేహాలకు దమ్మపేటకు చెందిన సిద్ధాంతి విజయమారుతిశర్మ స్పష్టతనిచ్చారు. శ్రావణ పూర్ణిమ ఆగస్టు 27 గురువారం ఉదయం 9.08 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 28 శుక్రవారం ఉదయం 9.48 గంటలకు ముగుస్తుం దని తెలిపారు. అయితే గురువారం ఉదయం 9.08 గంటల నుంచి రాత్రి 9.32 గంటల వరకు భద్రకరణం ఉండటంతో ఆ సమయంలో రక్షాబంధనం నిర్వహించరాదని పేర్కొన్నారు. భద్రకరణ



సమయంలో రక్షాబంధనం నిషిద్ధమని, అపరాహ్నం లేదా ప్రదోష సమయంలో కూడా భద్రకరణ స్పర్శ ఉంటే రాఖీ కట్టకూడదని వివరించారు. అలాగే వర్జ్య, దుర్ముహూర్తాలను కూడా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 28 శుక్రవారం ఉదయం 5.54 గంటల నుంచి 9.48 గంటల మధ్య రక్షాబంధనం నిర్వహించు కోవచ్చని తెలిపారు. అయితే వర్జ్య, దుర్ముహూర్తాలను మినహాయించి ఉదయం 5.54 నుంచి 8.23 గంటల వరకు, తిరిగి ఉదయం 9.15 నుంచి 9.44 గంటల వరకు రక్షాబంధనం నిర్వహించడం శుభకరమని సిద్ధాంతి విజయమారుతిశర్మ తెలిపారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున భద్రాచలం పట్టణం లోని శుభాష్‌నగర్ కాలనీలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.కాలనీలోని 262 ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కాలనీలోని వాహనాలను తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని, పెండింగ్ చలాన్లు ఉన్న 82 ద్విచక్ర వాహనాలను గుర్తించి, పెండింగ్ చలాన్లను వసూలు చేశారు. సరైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అనంతరం భద్రాచలం డిఎస్పి కాలనీవాసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.నంబర్ ప్లేట్లను ట్యాంపర్ చేయడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా వంటి మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గంజాయికి బానిసైన వ్యక్తుల వివరాలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపించి పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా కాలనీల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులకు ఇళ్లను అద్దెకు ఇచ్చే సమయంలో వారి పూర్తి వివరాలను తెలుసుకుని తగిన ధృవీకరణ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నాభావు సాటే సేవలు చిరస్మరణీయం



ప్రముఖ సామాజిక సంస్కర్త, దళిత సాహిత్య పితామహుడు అన్నా భావు సాటే సేవలు చిరస్మరణీయ సర్పంచ్ సర్వేశ్,ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ లు అన్నారు.బుధవారం మండలంలోని చించాల గ్రామంలో అన్నా బహు భా వు సాటే 106వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నా భావు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అణగారిన వర్గా లకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నా భావు సాటే అని కొనియాడారు. స మాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. దీంతో ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సాధించాలని అన్నారు. తల్లిదండ్రులతో గౌరవంగా మర్యాదగా మెలగాలన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, యువకులు ,ఏబీఎస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రామవరం అర్బన్ హెల్త్ సెంటర్‌లో వన మహోత్సవం



పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో కొబ్బరి మొక్కలను నాటారు. వన మహోత్సవం సందర్భంగా ఆసుపత్రికి కొబ్బరి మొక్కలను వితరణగా అందజేశారు. లయన్ పగడాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పి. మిల్లినియం క్లబ్ అధ్యక్షులు లయన్ ధోతి బాబురావు, లయన్ గుబ్బల వాసు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి నర్సింగ్ ఆఫీసర్ బడికల శంకరమ్మతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకరమైన, పచ్చని వాతావరణాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ ప్రమాద బాధితుడిని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు శ్రీరాములు ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై కల్వకుర్తిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి శ్రీరాములును పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన శ్రీరాముల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుతో పాటు ప్రస్తుతం అందుతున్న వైద్యం, చికిత్సకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలే వెంకటేశ్, కుమార్, రాములు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com